17వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం | శ్రీ సత్యసాయి

శనివారం | 06 ఏప్రిల్ 2024 | పేజీలు 13


గెలుపే లక్ష్యంగా

# ప్రతి ఒక్కరూ పనిచేయాలి

**వైసీపీ పాలనలో అరాచకాలు తప్ప అభివృద్ధి శూన్యం**

**బీసీలకు ప్రత్యేక చట్టంతో రక్షణ**

**టిడిపి, బిజెపి, జనసేన కూటమి అభ్యర్థులు, ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులు**

**అమిలినేని సురేంద్రబాబు, అంబిక లక్ష్మీనారాయణ**

కుందుర్పి, మేజర్ న్యూస్ :

మండల పరిధిలోని శుక్రవారం రోడ్ షో కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులు అమిలినేని సురేంద్రబాబు, అంబిక లక్ష్మీనారాయణ పాల్గొని ముందుగా



రుద్రంపల్లి గ్రామంలోని శివాలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కుందుర్పి మండల కేంద్రం చేరుకుని రోడ్ షో కార్యక్రమంలో అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ జగన్ పాలనలో రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఎస్సీ ఎస్టీ బీసీలపై దాడులు చేయడం జరుగుతూ ఉందని ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ మోసపు జగన్ రెడ్డిని ఎప్పుడు ఇంటికి పంపుదామని రాష్ట్ర ప్రజలు

మిగతా 04





ధర్మవరంలో.. కేతిరెడ్డి పాలనకు

# చెక్ పడేనా?

50 ఏళ్ల తర్వాత శాసనసభ పోటీలో బలమైన బీసీ అభ్యర్థి

- **కేంద్ర అధినాయకత్వంతో సాన్నిహిత్యమే గెలుపు బాటకు పునాది**
- **ఆదరిస్తే ధర్మవరం రూపురేఖలు మారుస్తారన్న ఆశతో ఓటర్లు**

ధర్మవరం అంటేనే చేనేత పరిశ్రమకు పట్టుకొమ్మలాంటిది. చేనేత వృత్తిలో అన్ని కులాల వారు ఉన్నప్పటికీ సింహభాగం బలహీన వర్గాలే చేనేతను వృత్తిగా నమ్ముకుని జీవిస్తున్నారు. అంతేకాకుండా నియోజకవర్గంలో బీసీ ఎస్టీ ఎస్సీ మైనార్టీల సంఖ్య 75% పైగా ఉంటుంది.

ధర్మవరం మేజర్ న్యూస్:

వీరంతా ఏకతాటి పైకి వస్తే వారికి ఎదురు ఉండదనేది అక్షర సత్యం. అయితే వారిలో ఆర్థిక బలం ఉన్న అంగ బలం లేకపోవడం వల్ల రాజకీయంగా ముందడుగు వేయలేని పరిస్థితి వారిలో నెలకొంది. నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి బడుగు బలహీన వర్గాల వారు అధికంగా ఉన్నప్పటికీ ఒక్కసారి మాత్రమే బీసీ వర్గం నుంచి శాసనసభకు ఎంపీగా మిగిలిన 15 శాసనసభ ఎన్నికలలో అగ్రవర్ణాలదే పైచేయిగా మారుతుంది. 1952లో మద్రాస్ రాష్ట్రంగా శాసనసభ ఏర్పడగా మొదటిసారిగా ధర్మారం నుంచి ఏకైక వ్యక్తిగా పళ్లెం వెంకటేశం బీసీ అభ్యర్థిగా గెలుపొందారు. అప్పటినుంచి ఇప్పటివరకు అగ్రవర్ణాలకు చెందిన వారే ధర్మవరాన్ని శాసిస్తూ వస్తున్నారు. ప్రస్తుతం 2024 ఎన్నికల్లో ఎన్డీఏలో బిజెపి టిడిపి జనసేన భాగస్వామ్యం కావడం అందులో భాగంగా బిజెపికి టికెట్ కేటాయించారు. బిజెపి తరఫున సతీష్ కుమార్ యాదవ్ ను అభ్యర్థిగా ఎంపిక చేశారు. దీంతో ధర్మాలు నియోజకవర్గంలోని బడుగు బలహీన మైనార్టీ వర్గాల్లో నూతన ఉత్సాహం పెల్లుబుకుతోంది. సత్యకుమార్ జాతీయస్థాయిలో ప్రధానమంత్రి హోం మంత్రి మంచి సన్నిత సంబంధాలు ఉండడంతో ఈయనను ఆదరించడం ద్వారా ధర్మవరం నియోజకవర్గం ప్రధానంగా రైతు చేనేత

మిగతా 2లో

మహిళల ఉసురు

# ఎమ్మెల్యేకు తగులుతుంది!!



**నువ్వు తరిమేసిన జాకీ పరిశ్రమ స్థానంలోనే.. మేము పరిశ్రమలు తెస్తాం**

**అధికారంలోకి వచ్చాక ఎర్ర మట్టి లెక్కలు తేలుస్తాం**

**నువ్వు ఎన్ని బెదిరింపులు చేసినా.. టిడిపి నాయకులు పార్టీ మారలేదు**

**ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి పరిటాల సునీత వ్యాఖ్యలు**

**తెలుగుదేశం పార్టీలోకి కొనసాగుతున్న వలసలు**

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్

మహిళలకు ఉపాధి కల్పించాల్సిన పరిశ్రమలను వెళ్లగొట్టిన ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి.. మహిళల ఉసురు తగలక తప్పదని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రాప్తాడు మండలంలో రెండవరోజు కూడా ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా కొనసాగించారు.

మిగతా 03



అణగారిన వర్గాల ఆశాజ్యోతి

# బాబు జగ్జీవన్ రామ్

**జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు**

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని, అటువంటి మహనీయుల ఆశయాలను భావితరాలకు అందించడమే నిజమైన నివాళి అని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ కొండయ్య సాంఘిక సంక్షేమ మరియు సాధికారత అధికారులతో, విద్యార్థినులతో కలసి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు సమానత్వంతో ఉండాలనే లక్ష్యంతో బడుగు బలహీన వర్గాలతో పాటు స్త్రీలకు కూడా విద్య విషయంలో అత్యంత ప్రాధాన్యత ఇచ్చాడన్నారు. ప్రజలు తమ పిల్లలను ఉన్నత విద్యను

మిగతా 3లో



ఫయాజ్ బాషా ట్రస్ట్ ఆధ్వర్యంలో

# రంజాన్ కానుక

**చీరలుపంపిణీ చేసిన హీరాపురం ఫయాజ్ భాష**

**తాడిపత్రి మేజర్ న్యూస్:** రంజాన్ పండుగను పురస్కరించుకొని ప్రతి సంవత్సరం లాగానే ఫయాజ్ భాషా ట్రస్ట్ ఆధ్వర్యంలో బీడీ కార్మికులకు శుక్రవారం ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర వైకాపా నాయకులు హీరాపురం ఫయాజ్ భాష చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫయాజ్ భాషా మాట్లాడుతూ పరిశ్రమలో పనిచేస్తున్న బీడీ కార్మికులకు, పేద ముస్లిం మహిళలకు దాదాపు 2 వేల మందికి చీరలు ఫయాజ్ భాషా ట్రస్ట్ ఆధ్వర్యంలో పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఫయాజ్ భాష ట్రస్ట్ ఆధ్వర్యంలో వడ్డీ లేని రుణాలు, ఉచిత రక్త పరీక్ష కేంద్రా%శీ%, పేదలకు ఇళ్ల పట్టాలు, టీవీ పేషెంట్లకు పౌష్టికాహారం పంపిణీ, క్యాన్సర్ పేషెంట్లు ఆర్థిక సాయం ఇలా మరెన్నో కార్యక్రమాలు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ఫయాజ్ భాషా ట్రస్ట్ అండగా నిలుస్తుందని అన్నారు.

# మెట్టు గోవిందరెడ్డికి ప్రజల నీరాజనం

కనేకల్లు, మేజర్ న్యూస్ :

కణేకల్ మండలం బీదురుకొంతం గ్రామంలో రాయదుర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి రోడ్ షో నిర్వహించి, ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు మెట్టు గోవింద్ రెడ్డికి నీరాజనం పట్టారు స్థానిక నాయకులు బాణాసంచా పేలుస్తూ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాయదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవింద్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మంచి చేసే నాయకుడు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు అండగా



నిలబడిన నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రినీ చేసుకునే ఆవశ్యకత ప్రజలందరి పైన ఉందన్నారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు నిరంతరం ఇలాగే కొనసాగాలంటే వైఎస్ఆర్సిపి ఫ్యాన్ గుర్తుకే ఓటేసి మరోసారి అధికారంలోకి రావాలన్నారు ప్రజా రంజిక పథకాలను ప్రవేశపెట్టి ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ అయితే నేమి జలయజ్ఞం అయితే నేమి ఫీజు రియంబస్ పథకాల ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలబడ్డారు అన్నారు. తంటికి తగ్గ తనయుడుగా జగన్మోహన్ రెడ్డి కూడా 3వేలు రూపాయలు పెన్షన్, అమ్మ ఒడి,

మిగతా 3లో

## ఓటు హక్కు వినియోగించుకునే వికలాంగులకు అన్ని సదుపాయాలు కల్పించాలి..

### విహెచ్చీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న..


● విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పెద్దన్న..

**కూడేరు, మేజర్ న్యూస్** : ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ తో పాటు వివిధ రాష్ట్రాలలో జరుగుతున్న ఎలక్షన్లలో భాగంగ వికలాంగులు ఓటు వేయుటకు అన్ని పోలింగ్ బూతుల దగ్గర అన్ని వసతులు సౌకర్యాలు కల్పించి వికలాంగులకు వృద్ధులకు ఎటువంటి ఇబ్బంది లేకుండ ఓటు హక్కు వినియోగించుకునే విధంగ చర్యలు చేపట్టాలని ఎన్నికల అధికారులను ఆయన కోరారు. ఈ సంద ర్భంగా విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న విలేకరులతో మాట్లాడుతూ.. వికలాంగులకు అణువుగ ర్యాంపులు ఏర్పాటు చేయాలని, వీల్ చైర్లు ఏర్పాటు చేయాలని వారిని నేరుగా ఓటు వేసే విధంగ చర్యలు తీసుకోవాలని వికలాగులు వృద్ధుల కొరకు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయాలని, వికలాంగులు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండ చూడాలని స్వేచ్ఛగ వికలాంగులు ఓటువేసే విధముగా చర్యలు చేపట్టాలని ఆయన ఎలక్షన్ కమిషనర్ ను కోరారు.

## 12 మంది జూదరుల అరెస్టు

### 1,25,370 రూపాయలు స్వాధీనం



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని సంజీవనగర్ 2వ రోడ్లో జూదం నిర్వహిస్తున్న 12 మందిని తాడిపత్రి పట్టణ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. వివరాలు లోకి వెళ్తే పట్టణంలో సంజీవ నగర్ రెండో రోడ్లో మున్సిపల్ పార్క్ ఎదురుగా ఉన్న చౌటుపల్లి రంగారెడ్డి ఇంట్లో రాత్రి 1గంట సమయంలో జూదం నిర్వహిస్తూ ఉండగా పట్టణ సీఐ మురళీకృష్ణ తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించగా 12 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 1 లక్ష25 వేల 370 రూపాయలు వారి వద్ద నుండి స్వాధీనం చేసుకున్నారు. వీరితోపాటు జూదం నిర్వహిస్తున్న ఇంటి యజమాని చౌడేపల్లి రంగారెడ్డి అరెస్టు చేసినట్లు సీ ఐ మురళీకృష్ణ తెలిపారు.

### కావ్య ఆత్మహత్యాయత్నానికి కారణమైన వారిని సస్పెండ్ చేయాలి.. ఎస్ఎఫ్ఐ



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : గుంతకల్ కేజీబీవీ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న కావ్య అనే విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి కారణమైన వారిని సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం సర్వ శిక్ష అభియాన్ కేజీబీవీ ఏపీసి వరప్రసాద్ కు వినతి పత్రం సమర్పించారు. విచారణ చేసిన తర్వాత కూడా ఇప్పటిదాకా ఎందుకు పాఠశాల ఎస్ ఓ సిబ్బందిపై చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. అధికారులు వెంటనే స్పందించి పాఠశాల ఎస్ ఓ ను సిబ్బందిని సస్పెండ్ చేయాలని లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తల్లిదండ్రులను కలుపుకొని సమగ్ర శిక్ష కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు భీమేష్, నాయకులు సోము చందు తదితరులు పాల్గొన్నారు.

### 7న జిల్లా టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్.14,17 బాల,బాలికల జట్టు ఎంపిక..

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్** : జిల్లా అండర్.14,17 బాల, బాలికల టెన్నిస్ బాల్ క్రికెట్ జట్టులు ఎంపికలు ఈ నెల 7న నిర్వహిస్తున్నట్టు. శుక్రవారం ఓ ప్రకటనలో జిల్లా టెన్నిస్ బాల్ క్రికెట్ కార్యదర్శి చందన షైక్ అన్వర్ బాషా తెలిపారు. ఈ ఎంపికలు స్థానిక సంజీవ రెడ్డి పి.టి.సి క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్టు అసోసియేషన్ కార్యదర్శి, అధ్యక్షురాలు రేష్మ,సహాయ అధ్యక్షుడు మహేష్, కోశాధికారి షైక్ షాహీదా తెలిపారు. ఇందులో ఎంపిక అయిన వారు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని. ఒంగోలులో 14 న తేదీన జరిగే రాష్ట్ర స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీల్లో జిల్లా జట్టు పాలుకొంటారాని తెలిపారు. క్రీడాకారులు మైదానంలో 7 తేదీన 10 గంటలకు రిపోర్ట్ చేయాలని తమ ఆధార్ కార్డ్ అండర్.14 క్రీడాకారులు ప్రవేశ రుసుము.200 అండర్.17 క్రీడాకారులు 300 ఉంటుందని మరిన్ని వివరాలకు 6309430837,6309715324 నంబర్లను సంప్రదించలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో భర్త దుర్మరణం.. భార్యకు తీవ్రగాయాలు..



**కూడేరు,మేజర్ న్యూస్** : మండల కేంద్రం అనంత వెంకటరామిరెడ్డి కాలనీ చెక్పోస్ట్ వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదం లో భర్త మృతి చెంది, భార్య తీవ్ర గాయాల పాలయ్యింది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కలగల్ల గ్రామానికి చెందిన యువరైతు జనార్దన్ రెడ్డి (40) భార్య వాసవి వారి కుమారుడు అనంతపురం సాయిగంగా కోచింగ్ సెంటర్లు శిక్షణ పొందుతుండగా కుమారుడుని చూసేందుకు బయలుదేరిన భార్య భర్తల ద్విచక్ర వాహనాన్ని చెక్పోస్ట్ వద్ద అనంతపురం నుండి బళ్లారి వైపు వెళ్తున్న స్కార్పియో వాహనం వేగంగా ఢీకొట్టడంతో జనార్దన్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. అతని భార్య వాసవిని 108 ద్వారా అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న సంఘటన స్థలాన్ని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శివ రాముడు తెలిపారు.

## కొళాయిల వెంబడి మురుగు నీటి సరఫరా..

### ఆందోళనలో కాలనీవాసులు

**ఉరవకొండ, మేజర్ న్యూస్** : పట్టణంలోని ఇందిరా నగర్ కాలనీలో తాగునీటి కుళాయిల వెంబడి రంగు మారిన మురుగునీరు సరఫరా కావడంతో కాలనీవా సులు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆర్డబ్ల్యూ ఎస్ అధికారులు తాగునీరు సరఫరా చేయడంతో ఇందిరా నగర్ కాలనీలో కుళాయిల వెంబడి కలుషితమైన రంగు మారిన మురుగునీరు సరఫరా కొనసాగింది. తాగునీటి సరఫరాలో దుర్వాసన వెదజల్లడంతో ప్రజలు బెంబేలెత్తిపో యారు. అధికారులు తీరును నిరసిస్తూ అసహనం వ్యక్తం చేశారు. ఇలాంటి నీరు తాగితే ప్రజలు విష జ్వరాలు సోకి ఆసుపత్రి పాలు కావడం ఖాయమని భయాందోళన వ్యక్తం చేశారు. లీకైన పైపులైను వెంబడి మురుగునీరు చేరడంతో ఇలాంటి పరిస్థితి దాపురించిందని, పైపులై ను వెంబడి మురుగునీటి కాలువలు ఏర్పాటు చేయడం తో ఇలాంటి పరిస్థితులు



నెలకొన్నాయని గుర్తు చేశారు. కనీసం ఇలాంటి చోట మరమ్మత్తు పనులు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిదర్శన మని విమర్శించారు. పది రోజులు గడిస్తే గాని తాగునీరు వదలడం లేదని, తీరా సరపర అయిన సమయంలో అపరిశుభ్రమైన కలుషిత నీరు వస్తే ప్రజలు పరిస్థితి ఏమిటని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. తీవ్రమైన తాగునీటి ఎద్దడి ఉన్న ప్రస్తుత తరుణంలో కలుషిత నీరు సరఫరా అయితే ప్రజల ఆరోగ్య పరిస్థితి ఏమిటని అసహనం వ్యక్తం చేశారు. ఇలాగైతే విష జ్వరాలు సోకి ఆరోగ్యాలు దెబ్బ తినడం ఖాయమని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పైప్ లైన్ లీకేజీ మరమ్మత్తు పనులు చేపట్టి కలుషిత నీటి సరఫరాను అరికట్టాలని కాలనీవాసులు కోరుకుంటున్నారు.

### ధర్మవరంలో.. కేతిరెడ్డి పాలనకు

# చెక్ పడేనా?

▸▸ మొదటి పేజీ తరువాయి

వర్గాల్లో అభ్యున్నతికి పునాదిరాళ్లు పడతాయి అన్న ఆశాభావంతో ఇక్కడ ఓటర్లు ఉన్నారు.

**50 ఏళ్ల తర్వాత మొదటిసారిగా**

**బలమైన బీసీ అభ్యర్థికి అవకాశం..**

ఒకటి కాదు రెండు కాదు ఏకంగా ఐదు దశాబ్దాల తర్వాత ధర్మవరం శాసనసభ ఎన్నికలలో బలమైన బీసీ అభ్యర్థి టిడిపి బిజెపి జనసేన తరపున పోటీ చేయడం బీసీ వర్గాలు లోలోపల ఆనంద డోలికల్లో మునికి తేలుతున్నారు. సత్య కుమార్ యాదవ్ అనంతపురం జిల్లాకు చెందిన వ్యక్తి అయినప్పటికీ చిన్నతనంలోనే కడప జిల్లాకు వలస వెళ్లారు. చిన్నతనంలోనే ఆర్ఎస్ఎస్లో కీలక పాత్ర పోషిస్తూ అనేక ఉద్యమాల్లో వచ్చారు.దీంతో బిజెపి అధిష్ఠానం దృష్టిలో చురుకైన నాయకునిగా గుర్తింపు పొందారు. ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు సైతం సత్య కుమార్ తెలివితేటలను చురుకుదనాన్ని పసిగట్టి తనకు పర్సనల్ సహాయకులుగా ఏర్పాటు చేసుకున్నారు. అనంతరం దేశంలోని వివిధ రాష్ట్రాలకు ఎన్నికల పరిశీలకులుగా పనిచేస్తూ విశేష అనుభవాన్ని సొంతం చేసుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర హోం మంత్రి అమిత్ షా వంటి వారితో మంచి సున్నిహిత సంబంధాలు ఉన్నాయి. దీంతో పరిటాల కుటుంబం కూడా సత్య కుమార్ అభ్యర్థిత్వాన్ని బలపరచడంతో పాటు ధర్మవరంలో ఇప్పటివరకు బలహీన వర్గాలకు చోటు కల్పించినట్లు అవ్వడంతో ఆ వర్గాల్లో ఆనందోత్సవాలు వెల్లి విరుస్తున్నాయి. ఆర్థిక అంగ బలం పుష్కలంగా ఉన్న సత్య కుమార్ మంచి వ్యక్తిగానే కాకుండా సమస్యలు పరిష్కరించడంలో ముందుంటారు అన్న అభిలాషను అన్ని వర్గాల ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

**కేతిరెడ్డి పాలనకు అడ్డుకట్ట పడేనా?**

ధర్మవరం శాసనసభ ఏర్పాటు అయినప్పటి నుంచి 16 సార్లు ఎన్నికలు జరగగా అందులో ఒక్కసారి మాత్రమే చేనేత వర్గానికి చెందిన పళ్లెం వెంకటేషన్ గెలుపొందిగా మిగిలిన 15 మంది అగ్రవర్ణాలే శాసనసభ్యులుగా కొనసాగుతూ వస్తున్నారు. ఇప్పటివరకు ఒకే ఒక్క మహిళా ఎమ్మెల్యే గోనుగుంట్ల జయమ్మ ప్రాతినిధ్యం వహించారు. దీంతో 2024 ఎన్నికల్లో బీసీ వర్సెస్ ఓసి అన్న రీతిలో ధర్మవరం ఎన్నికలు జరిగే అవకాశం లేకపోలేదు. సత్య కుమార్ వెనుకబడిన వర్గాలకు చెందిన వాడైన ఇక్కడ బిసి ఎస్సి, ఎస్టీలతోపాటు మైనార్టీలు ప్రధానంగా ఓసి లు కూడా సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఆయన రాకను స్వాగతిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో బీసీ అభ్యర్థికి పట్టం కట్టి చెక్ పెడ్తార లేదా యదా లాపంగా అగ్రవర్ణాలకే తిరిగి అందలమెక్కిస్తారా అనేది వేచి చూడాలి మరి.



## అణచివేత వివక్షతపై పోరాటం చేసిన నాయకుడు బాబు జగ్జీవన్ రామ్

### ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్** : అది నుంచే అంటరాని తనం,అణచివేతలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప నాయకుడు బాబు జగ్జీవన్ రావుని మరచిపోలేమని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ నాయకులు పేర్కొన్నారు.శుక్రవారం నగరంలో సప్తగిరి సర్కిల్ లోని ఆయన విగ్రహానికి 117వ జయంతి సందర్భంగా జే,ఏ,సీ అధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉన్నత విద్య వంతుడు,రాజకీయ కోవిదుడు తుది శ్వాస విడిచే వరకూ ప్రజా సంక్షేమ కోసం కృషి చేసిన మహనీయుడు ఆశయాలను మరవలేమన్నారు. బహుజనులను ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో ముందుకు రావాలని నిరంతరం శ్రమించిన మహాత్మ జ్యోతి రావ్ పూలే,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అడుగు జాడల్లో పయనించిన మొట్ట మొదటి వారి వారుసుడే బాబు జగ్జీవన్ రావ్ కాబట్టే అందరి హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. బాబు జగ్జీవన్ ఆశయాలు నెరవేర్చడానికి ముందుకు సాగుతామన్నారు. కార్యక్రమంలో జేఏసీ నేతలు ఈశ్వరయ్య రామకృష్ణ, గోపాల్, హరి, లాలెప్ప, కళ్యాన్, హరీష్ పాల్గొన్నారు.



## 50 ఏళ్లకే పింఛన్, ఇంటివద్దకే అందిస్తాం

### - ఎన్నికల ప్రచారంలో అమిలినేని కుటుంబ సభ్యులు

**శెట్టూరు, మేజర్ న్యూస్** : అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండల పరిధిలోని మౌక్తికాపురం, కాపర్లపల్లి గ్రామాల్లో కళ్యాణదుర్గం తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు భార్య రమాదేవి, కోడలు ఇషిత, కుటుంబ సభ్యులు పర్యటించి ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు నాయుడు గారు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే 50ఏళ్లకే పింఛన్ వస్తుందని, అది కూడా నేరుగా ఇంటివద్దకే పంపిణీ చేయడం జరుగుతుందని, అది కూడా రూ4000లు పింఛన్ అందిస్తామని, వైసీపీ ప్రభుత్వం మాదిరిగా విడతల వారీగా కాకుండా ఒకే సారి పెంచి ఇవ్వడం జరుగుతుందని అందుకు ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మహిళల ఉసురు ఎమ్మెల్యే కు తగులుతుంది

మొదటి పేజీ తరువాయి



మండలం పరిధిలోని పుల్లలరేవు, గొందిరెడ్డిపల్లి, యర్రగుంట గ్రామాల లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానికంగా ఉన్న మండల గ్రామ నాయకులు పరిటాల సునీతకు ఘన స్వాగతం పలికారు కొన్నిచోట్ల పూల వర్షం కురిపిస్తూ గ్రామంలో ఊరేగింపుగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా గ్రామాల్లో చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి పరిటాల సునీత వివరించారు. పుల్లలరేవు గ్రామంలో టిడిపి హయంలో కోట్ల రూపాయల నిధులతో సిసి రోడ్లు, దోబీఘాట్, అంగన్వాడీ భవనం, వాటర్ ప్లాంట్, బీసీ కమ్యూనిటీ భవనం, నీరు చెట్టు పనులు, గొందిరెడ్డి పల్లి రోడ్ వేసినట్లు వివరించారు. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏం చేశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మరోవైపు గొందిరెడ్డిపల్లి గ్రామంలో టిడిపి హయాంలో సిసి రోడ్లు, చెక్ డాంలు, కల్వర్టులు, దేవస్థానం కమ్యూనిటీ భవన్, నీరు చెట్టు పనులకు కోట్ల రూపాయల నిధులు వెచ్చించినట్లు వివరించారు. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో సమస్యలు గ్రామంలో ఉన్నా వాటిని పట్టించుకోలేదన్నారు. పైగా ఎర్రమట్టిని అక్రమంగా తరలిస్తూ కోట్ల రూపాయలు గడిస్తున్నారని ఆరోపించారు. అలాగే యర్రగుంట గ్రామంలో తాను మంత్రిగా ఉన్నప్పుడు కోట్ల నిధులతో సీసీ రోడ్లు, అంగన్వాడీ భవనం, స్కూల్ భవనం, వర్మీ కంపోస్ట్, చెరువు కట్ట నిర్మాణం, చెన్నకేశవ స్వామి దేవాలయం దగ్గర నుంచి సిసి రోడ్డు వేసిన విషయాన్ని గుర్తు చేశారు. అదే వైసిపి నాయకులు గ్రామం కోసం ఎన్ని నిధులు వెచ్చించారో సమాధానం చెప్పాలన్నారు. రాప్తాడు మండల కేంద్రానికి సమీపంలో తాము జాకీ పరిశ్రమలు తీసుకొస్తే ఎమ్మెల్యే సోదరులు కమీషన్ కోసం దానిని వెల్లగొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ పరిశ్రమ వచ్చి ఉండి ఉంటే చుట్టుపక్కల గ్రామాల మహిళలకు ఉపాధి దొరికి ఉండేదన్నారు. ప్రజలకు మంచి చేసే ఒక ఆలోచన కూడా ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి చేయలేదన్నారు. పైగా తెలుగుదేశం పార్టీ నాయకులను ఎన్ని ఇబ్బందులు పెట్టారో వాటన్నింటికీ మూల్యం చెల్లించుకుంటా రన్నారు తెలుగుదేశం పార్టీ నాయకులు బలమైన వారు కాబట్టి నిలబడ్డారని సునీత అన్నారు. మరోవైపు ఎర్రమట్టి దోపిడీతో కోట్ల రూపాయలు గడించారని, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి లెక్కలు తెలుస్తామని స్పష్టం చేశారు. అధికారంలోకి రాగానే గ్రామాలవారీగా ఈ అభివృద్ధి పనులు చేయించాలని ఆయా గ్రామస్తులు కోరడం జరిగింది. పుల్లలరేవు గ్రామంలో బీసి కాలనిలో రోడ్, బీసీ, SC కాలనీలలో డ్రైనేజి, గాండ్లపర్తి – బుక్కచర్ల కు వెళ్లే రోడ్ లో రోడ్ కం చెక్ డ్యాం నిర్మిస్తే 75కుటుంబాల చాకలి వారికి ఉపయోగమని, గొందిరెడ్డి పల్లి గ్రామంలో మెయిన్ రోడ్ లో 3కల్వర్టులు,సిసి రోడ్లకు 30లక్షలు నిధులు, OHSR వాటర్ ట్యాంక్, నరసింహ స్వామి దేవస్థానం దగ్గరకు 3కిలోమీటర్లు రోడ్, యర్రగుంట గ్రామంలో గొల్లపల్లి వైపు 4కిలోమీటర్లు మరూరు వైపు 5కిలోమీటర్లు రోడ్, చెన్నకేశవ స్వామి దేవస్థానం దగ్గర కల్యాణమండపం, సిసి రోడ్ల నిర్మాణానికి 40లక్షల నిధులు, హౌసింగ్ కావాలని కోరగా వాటిని తప్పకుండ మంజూరు చేస్తామని చెప్పడం జరిగింది.

## టిడిపిలోకి క్యూ కట్టిన వైసీపీ నాయకులు

రాప్తాడు నియోజకవర్గంలో వైసిపి నాయకులు తెలుగుదేశం పార్టీలోకి క్యూ కట్టారు. చెన్నేకొత్తపల్లి మండలం మేడాపురం గ్రామానికి చెందిన వైకాపా నాయకులైన, సాకే శ్రీరాములు, సాకే నారాయణ, కొండపల్లి చంద్రాయుడు, నీరుగంటి గణేష్ తదితరులు మాజీ మంత్రి పరిటాల సునీత సమక్షంలో పార్టీలో చేరారు. అలాగే ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన వైకాపా నాయకులైన సద్దికూటి ఎం.ప్రభాకర్ రెడ్డి, ఎంగిడి చిన్న ఓబుళపతి, ఎంగిడి సంధ్య తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికీ తన క్యాంపు కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి సునీత సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన వారందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. వైసీపీలో మీకు ఎదురైన సమస్యలు ఇక్కడ ఉండవని మీ అందరికీ కచ్చితంగా పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని ఆమె భరోసా ఇచ్చారు.

## రాప్తాడులో మాజీ మంత్రి పరిటాల సునీతకు ఎమ్మార్పీఎస్ మద్దతు

రాప్తాడు నియోజకవర్గంలో మాజీ మంత్రి పరిటాల సునీతకు తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ నాయకులు స్పష్టం చేశారు అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో ఆమెను ఎమ్మార్పీఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు వచ్చే ఎన్నికల్లో పూర్తిస్థాయిలో తమ సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. నియోజకవర్గం లో ఉన్న మాదిగలంతా తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. పరిటాల సునీతను కలిసిన వారిలో అమర్నాథ్, ఆదినారాయణ, నాగభూషణం, శ్రీరాములు, లింగమయ్య, నరసింహులు, మల్లెల తిప్పన్న, స్వతంత్ర కుమారి, ప్రభాకర్, మహేష్, కార్తీక్, రామాంజనేయులుతో పాటు తదితరులు ఉన్నారు.

# మెట్టు గోవిందరెడ్డికి నీరాజనం పట్టిన ప్రజలు

మొదటి పేజీ తరువాయి

విద్యా దీవన వసతి దీవెన నాడు నేడు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి స్థిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిపోయాడు అన్నారు ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో చెప్పుకోవడానికి ఒక ప్రచారంజిక పథకం కూడా లేదన్నారు. గ్రామ పురవీధుల గుండా రోడ్ షో నిర్వహించి ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని ప్రజలను కోరారు. పెన్షన్ సక్రమంగా అందుతుందా అంటూ అవ్వ తాతలను పలకరిస్తూ ఈ రోడ్ షో సాగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నాగిరెడ్డి, మాజీ ఎంపీపీ ఆలేరు రాజగోపాల్ రెడ్డి, రైతు సలహా సంఘం అధ్యక్షులు ఆలేరు లక్ష్మీకాంతరెడ్డి, ఎర్రగుంట కేశవరెడ్డి, ప్రదీప్ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద యువతి వివాహానికి విరాళం అందించిన బండి క్రిష్టప్ప



డి హీరేహల్, మేజర్ న్యూస్ : తండ్రి లేని ఓ ఆడ కూతురు వివాహ కార్యక్రమానికి రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప విరాళం అందించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. శుక్రవారం ఉదయం డి. హీరేహాళ్ మండల కేంద్రముకు చెందిన షేక్ జీని రాయదుర్గం పట్టణం గుగ్గరట్టికి చెందిన కొందరు ముస్లిం సోదరులతో కలసి వాల్మీకి సంఘం అధ్యక్షుల వారి స్వగృహం చేరుకొని పెళ్లి సమాచారం వివరించి ఆర్థిక సాయం కోరారు. మే 11న తన కూతురు షేక్ హసీనా పెళ్ళి నిశ్చయమైందని తండ్రి లేనందున పెళ్లికి ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయని వారు విషయం తెలిపారు. అందుకు సమ్మతించిన ఆయన వాల్మీకి సంక్షేమ సేవా సమితి సభ్యులతో చర్చించి ఆ సంక్షేమ సేవా సమితి తరపున సభ్యులు, మిత్రులతో కలిసి రూ.5100లు విరాళం అందించారు. ఈ సందర్భంగా విరాళ మందుకున్న జీని ఆమెతో పాటు వచ్చిన పలువురు ముస్లిం సోదరులు మాట్లాడుతూ విరాళం అడిగిన వెంటనే కాదనకుండా కుల మత రాజకీయల కతీతంగా ముందుకొచ్చి తనకు తోచినంత తమకు ఆర్థిక సహాయం చేయడం సంతోషకరమని వారు ఆనందం వ్యక్తం చేశారు. ఆర్థికంగా ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తులు సహాయం చేయడానికి ముందుకు రావడంలేదని, తను కష్టపడి సంపాదించిన సొమ్ములో తనను సహాయం కోరి వచ్చిన వారికి కాదనకుండా చేయూతనందిస్తున్న ఆయనకు ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి సభ్యులు అజయ్ టైలర్ రఘు, మిత్రులు గాజుల భీమరాజులు, గొల్ల లోకేష్, నాగరాజు పాల్గొన్నారు.

# అణగారి వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

మొదటి పేజీ తరువాయి

చదివించాలని, అప్పుడే మహాత్ముల ఆశయానికి సార్థకత చేకూరు తుందని, ప్రభుత్వ అధికారిగా ఆమేరకు జిల్లా ప్రజలకు, తల్లితండ్రులకు విజ్ఞప్తి చేస్తున్నా అని పేర్కొన్నారు.బడుగు బలహీన వర్గాల సంక్షేమ అభివృద్ధికి కృషి చేసిన గొప్ప నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. సుమారు 30 సంవత్సరాలు కేంద్ర మంత్రి గాను,ఉప ప్రధాని మంత్రిగా పని చేయడం గొప్ప విషయమన్నారు.కేంద్రంమంత్రగా పనిచేసిన సమయంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన గొప్ప నాయకుడని,కార్మిక శాఖ మంత్రిగా అనేక కార్మిక సంక్షేమ చట్టాలను ప్రవేశపెట్టాడ న్నారు.రాష్ట్ర ఉద్యోగుల బీమా చట్టం, ప్రావిడెంట్ ఫండ్ ను ఏర్పాటు చేసి కార్మికులు జీవితాలకు భరోసా కల్పించాడు. రైల్వే మంత్రిగా రైల్వే కార్మికులకు, ఉద్యోగస్తులకు అనేక సంక్షేమ చట్టాలను ప్రవేశపెట్టాడన్నారు. వ్యవసాయశాఖ మంత్రిగా ఉన్నప్పుడు కరువు నివారణ చర్యలు చేపట్టి హరిత విప్లవంను ప్రోత్సహించాడని, ప్రజా పంపిణీ వ్యవస్థను ఏర్పాటు చేసి బడుగు బలహీన వర్గాలకు ఆహార ధాన్యాలు చేరేలా చర్యలు తీసుకున్నాడ న్నారు. రాజ్యాంగ పరిషత్ సభ్యునిగా అణగారిన వర్గాల అభ్యున్నతికు అనేక రక్షణ చర్యలను ప్రతిపాదిం చాడని,1986 జూలై 6న కన్నుమూశారన్నారు.ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖ అధికారి శివరంగ ప్రసాద్, డిఆర్డిఏ పిడి నరసయ్య, సెరికల్చర్ జెడి పద్మావతి, వ్యవసాయ అధికారి సుబ్బారావు, ఆర్టికల్చర్ అధికారి చంద్రశేఖర్ ఏపీఎంఐపి పిడి సుదర్శన్ , ఇండస్ట్రీ జిఎం భాష, ఆర్టీవో క రుణ సాగర్ రెడ్డి, గిరిజన సంక్షేమ అధికారి మోహన్ రావు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## టిడిపి ఆఫీసులో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల స్థానిక టిడిపి పార్టీ ఆఫీస్ నందు స్వాతంత్ర సమరయోధుడు భారత తొలి ఉప ప్రధాని గొప్ప సంఘసంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను టిడిపి నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా బాబు జగ్జీవన్ రామ్ ఫోటోకి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం నాయకులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ ఒక సామాన్య రైతు కుటుంబం అయిన తండ్రి శోభిరామ్, తల్లి వసంత దేవిలకు 1908న బీహార్ లోని సహాబాద్ జిల్లాలో చాంద్వా అనే చిన్న గ్రామంలో జన్మించారని, 1936 - 1980 మధ్య 50 సంవత్సరాలు పాటు నిరంతరాయంగా పార్లమెంట్ సభ్యుడుగా ఉండి ప్రపంచ రికార్డు స్థాపించాడని అత్యంత గౌరవ నియమైన దళిత నాయకుల్లో ఒకరైన జగ్జీవన్ రామ్ 1971లో భారత పాకిస్తాన్ యుద్ధం లో రక్షణ మంత్రిగా పనిచేశారని బ్రిటిష్ పాలను వ్యతిరేకంగా జరిగిన పోరాటాల్లో పాల్గొన్నాడని 1935 అక్టోబర్ 19న దళితులకు ఓటు హక్కు కోసం హన్మండ్ కమిషన్ ముందు వాదనలు వినిపించారని 1977 నుంచి 1979 వరకు ఉప ప్రధానమంత్రిగా పనిచేశారని 1952 నుంచి ఆయన చనిపోయే వరకు 1986 వరకు పార్లమెంట్ సభ్యులుగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ప్రసాద్, జిల్లా నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, జనసేన కన్వీనర్ సుధీర్, నాయకులు త్రివేది నాయుడు, బైనే నారాయణస్వామి, వన్నూరు స్వామి, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆటో బోల్తా...

## 15మంది కూలీలకు తీవ్ర గాయాలు

## ఇద్దరి పరిస్థితి విషమం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బూదగవి వద్ద బళ్లారి అనంతపురం ప్రధాన రహదారిలో కూలీలతో వెళుతున్న ఆటో బోల్తా పడి 15 మంది తీవ్ర గాయాలైన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు నియోజకవర్గ పరిధిలోని మాలాపురం గ్రామానికి చెందిన కూలీలు ఇంద్రావతి కి మిర్చి కోత పనులకు వెళుతుండగా ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలిపారు. వేగంగా వెళుతున్న ఆటోకు గొర్రెల మంద అడ్డురావడంతో ప్రమాదం జరిగింది. ప్రమాద ఘటనలో 15మంది కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు ప్రాథమిక చికిత్స అందజేశారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం అనంతపురానికి తరలించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాద తీవ్రతను ఆరా తీశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కర్ణాటక అక్రమ మద్యం స్వాధీనం



**డి హిరేహల్, మేజర్ న్యూస్ :** రాయదుర్గం ఎస్సై వారి, ఎస్ఎస్‌టి టీమ్ మరియు చెక్ పోస్ట్ సిబ్బందితో శుక్రవారం పైతోట గాలిమారెమ్మ చెక్ పోస్ట్ వద్ద వాహనల తనిఖీ నిర్వహించారు. ఈ వాహనాలు తనిఖీ చేస్తుండగా రాయదుర్గం టౌన్‌కి చెందిన వడ్డే ఎర్రిస్వామి అను అతను మొలకలమూర్ నుండి కర్ణాటక మద్యం 90 ఎంఎల్ హైవార్డ్స్ విస్కీ 40 పెట్రో పాకెట్లు ను రాయదుర్గం నందు అమ్ముటకు తీసుకొని వస్తుండగా పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేయడమైందని ఎస్సై తెలిపారు.

# సాగు, తాగునీరు అందించడమే ధ్యేయం

## గ్రామీణ ప్రాంతాల్లో సౌకర్యాలు మెరుగుపరుస్తాం



శెట్టూరు, మేజర్ న్యూస్ : శెట్టూరు మండల పరిధిలోని లక్ష్మంపల్లి గ్రామంలో కళ్యాణదుర్గం తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు, సోదరుడు ఎర్రిస్వామి, సోదరి రాధామాధవి, కుటుంబ సభ్యులు పర్యటించి ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్లలో కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని 114 చెరువులు, బీటీపీకి నీళ్లు తీసుకువచ్చే కాలువలు పూర్తి చేసి సాగు నీరు అందిస్తామని, అంతేకాకుండా ప్రతి ఇంటికి కుళాయి వేయించి తాగునీరు అందించడమే మా ముందున్న ధ్యేయమని అందుకు ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# టీడీపీ ప్రజలకు చేసింది శూన్యం

**కరోనా సమయంలో ప్రజలకు అందుబాటులో లేని వారు విమర్శలా?**

**ఓట్ల కోసం టీడీపీ తప్పుడు విమర్శలు**

**సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా జగనన్న పాలన సాగింది.**

**నిరుపేదను దీవించండి..సేవకుడిగా పని చేస్తా.**

**నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా**

**మంచి చేసిన వైసీపీ ప్రభుత్వానికి ప్రజల జేజేలు..**

**శింగనమల వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు**



గార్లదిన్నె మేజర్ న్యూస్ : మండలం పరిధిలోని ఇల్లూరు, ముంటిమడుగు గ్రామాల్లో "మన ఊరికి మన వీరా" కార్యక్రమంలో గడపగడపకు ఎన్నికల ప్రచారాన్ని అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి శంకర్ నారాయణ, జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, మాజీ ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ పామిడి వీరాంజనేయులు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎగ్గుల శ్రీనివాసులు, అనంతపురం డిప్యూటీ మేయర్ కోగటం భాస్కర్ రెడ్డి, పార్టీ నాయకులతో కలసి ఎమ్మెల్యే అభ్యర్థి నిర్వహించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. గడపగడపకు తిరుగుతూ ఐదేళ్ల జగనన్న పాలనలో చేసిన సంక్షేమాన్ని వివరిస్తూ, రానున్న ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరుతూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. వైఎస్ఆర్సిపి పరిపాలనలో ఫలానా సంక్షేమ పథకాలు ప్రజలకు అందించాం అని చెప్పుకోవటానికి అనేకం ఉన్నాయని, టీడీపీ ప్రజలకు ఏం చేసిందో చెప్పుకోవడానికి ఏమీ లేక వైఎస్ఆర్సిపి ప్రభుత్వంపై మరియు పార్టీ నాయకులపై విమర్శలు చేస్తూ కాలయాపన చేస్తున్నారన్నారని విమర్శించారు. తాము ప్రజలకు చేసేది మాత్రమే చెబుతామని, చెప్పింది చేసి చూపిస్తామని రానున్న ఎన్నికలలో తమ అమూల్యమైన ఓటును ఎంపీ అభ్యర్థి శంకర్ నారాయణకు, ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనకు ఫ్యాన్ గుర్తు పై వేసి గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి ఎం వీరాంజనేయులు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కణంపల్లి నరేందర్ రెడ్డి , ఎంపీపీ వెంకట్ నారాయణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలి

▸▸ మొదటి పేజీ తరువాయి



ఎదురుచూస్తూ ఉన్నారన్నారు. గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని గత ఎన్నికల్లో జగన్ చెప్పిన మాయమాటలు నమ్మి జనం మోసపోయారని ఇప్పుడు వాస్తవాలు తెలుసుకొని జగన్ నిజ స్వరూపం ప్రజలకు అర్థమవుతుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీకి ఓటుతో బుద్ధి చెప్పాలని ప్రజా సంక్షేమాన్ని కాంక్షించే నాయకుడు చంద్రబాబు అన్నారు రాష్ట్రంలో అరాచక వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపడానికి బటన్ నొక్కేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని జె బ్రాండ్ మద్యం అమ్మకాల కోసం మద్యం దుకాణాల వద్ద టీచర్లు వీఆర్వోలను నిలబెట్టిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. పింఛన్ల పంపిణీకి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వైసిపి ప్రభుత్వం పెన్షన్లు జాప్యం చేసి ప్రతిపక్షాలపై నిందలు వేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి కుటుంబానికి ఏడాదికి 1,22,000 సంక్షేమ పథకాలు అందించనున్నారని, ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాతకు రూ.20,000లు ఇవ్వగలుగుతామన్నారు. ఒక్కసారి అవకాశం ఇవ్వాలని వేడుకున్న జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని అన్నారు. అంతేకాకుండా పేదలు వృద్ధులు వికలాంగులకు ఇచ్చే పెన్షన్ల విషయంలో రాజకీయాలు చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు 2014లో చంద్రబాబు సీఎం అయిన తర్వాత రూ.200లు ఉన్న పింఛను రెండు వేలకు పెంచినట్లు తెలిపారు ఇప్పుడు మళ్లీ తమ ప్రభుత్వం వచ్చినా తరువాత రూ.4వేలు పెంచను ఇవ్వడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా పింఛన్లు పంపిణీ విషయంలో రాజకీయాలు చేయడం కరెక్ట్ కాదని గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని రాష్ట్రంలో ఉన్న పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పెట్టుకుని అహర్నిశలు మన కోసం కష్టపడుతున్న నాయకుడు మన జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే 20లక్షల ఉద్యోగాలు వస్తాయని మంచి నాయకుడు మంచి ప్రభుత్వం ఉంటే పరిపాలన సాఫీగా సాగుతుందని ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రతి ఒక్కరూ ఓటు వేసినప్పుడే సరైన నాయకుడు గెలిచేందుకు అవకాశం ఉంటుందని అందుకోసం రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి బిజెపి జనసేన కూటమి అభ్యర్థులైన సురేంద్రబాబు అంబికా లక్ష్మి నారాయణ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే...**

# మహిళలకు ఏడాదికి రూ.లక్ష సాయం

**రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ**

**ఉరవకొండ నియోజకవర్గం**

**కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వై మధుసూదన్ రెడ్డి**



**ఉరవకొండ, మేజర్ న్యూస్** : రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహిళలకు నెలకు రూ.8,500చొప్పున ఏడాదికి రూ.లక్ష ఇస్తామని ఉరవకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ( ఇండియా కూటమి ) ఎమ్మెల్యే అభ్యర్థి వై. మధుసూదన్ రెడ్డి అన్నారు. ఉరవకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన అనంతరం తొలిసారి శుక్రవారం వై. మధుసూదన్ రెడ్డి ఉరవకొండ లోని తన క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా వైయస్ షర్మిల రెడ్డి అరంగేట్రంతో పార్టీలో జోష్ పెరిగిందని, పార్టీ తిరిగి పూర్వవైభవాన్ని కూడగట్టుకోవడం ఖాయంగా కనిపిస్తోందని ధీమా వ్యక్తం చేశారు. సీఎం జగన్ విభజన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా వైఫల్యం చెందారని ఆరోపించారు. ప్రత్యేక హెూదా తెస్తానని రాష్ట్రాన్ని కేంద్రానికి తాకట్టు పెట్టి రాష్ట్ర ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. పార్లమెంటు సాక్షిగా కేంద్రం ప్రవేశపెట్టిన అన్ని రకాల బిల్లులకు అధికార పార్టీ భేషరతుగా మద్దతు తెలిపిందని, భాజాపాతో రహస్య పొత్తు కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర విభజన అనంతరం అధికారంలోకి వచ్చిన తెదేపా , వైకాపా సాధించింది ఏమీ లేదని అన్నారు. విభజన హామీలు అమలు కాకపోవడంతో రాష్ట్రం పూర్తిగా నష్టపోయిందని గుర్తు చేశారు. విభజన హామీలు అమలు తో పాటు రాష్ట్రానికి ప్రత్యేక హెూదా కాంగ్రెస్ తోనే సాధ్యం అని ఎమ్మెల్యే అభ్యర్థి వై. మధుసూదన్ రెడ్డి అన్నారు. హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా 4.5 లక్షల ఎకరాలకు కృష్ణా జలాల సాధన కలగా మిగిలిపోయిందని, లక్ష ఎకరాలకు సాగునీరు ఇస్తామన్న హామీ నెరవేరలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే హంద్రీనీవా డిస్ట్రిబ్యూటరీల ఏర్పాటుకు సత్వర చర్యలు చేపడతామని తెలిపారు. మిరప పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉరవకొండ పట్టణంలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 9 గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ అమలు చేస్తామన్నారు. రాష్ట్రానికి పదేళ్ళ ప్రత్యేక హెూదా, ఉపాధి హామీ కూలీలకు కనీస వేతనం రూ.400లు చెల్లిస్తామన్నారు. పెట్టుబడి పై 50 శాతం లాభంతో రైతులకు మద్దతు ధర, కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య రాష్ట్రంలో అమలులోకి తెస్తామన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.25 లక్షల ఉద్యోగాల భర్తీ, ఉద్యోగాల భర్తీ పైన తొలి సంతకం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి మహిళ పేరుమీద రూ.5లక్షలతో పక్కా ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఇంట్లో ఎంత మంది ఉంటే అంతమంది అర్హులకు పింఛన్ అందిస్తామని, అర్హత కలిగిన వృద్ధులు, వితంతువులకు రూ.4వేలు, వికలాంగులకు రూ.6వేల పింఛను గ్యారెంటీని రాష్ట్రంలో అమలులోకి చేస్తామని వై. మధుసూదన్ రెడ్డి విలేకరులతో వెల్లడించారు.

**కేతిరెడ్డి.. ధైర్యముంటే అభివృద్ధిపై**

# చర్చకు సిద్ధమా?

**స్థలాలు, భూములు దోచుకోవడానికి నీకు సందులు, గొందులు అవసరం**

- **ప్రజల వెంట ఉండటమే నాకు తెలిసిన విద్య**
- **రూ.500 కోట్లు అభివృద్ధి కాదు.. వాటినిదోచిన ఘనుడవు**
- **నీ అవినీతి చిట్టా ఒక్కొక్కటి విప్పుతా కాచుకో...**
- **ధర్మవరం ఎమ్మెల్యే అవినీతిపై ఉగ్రుడైన ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థి సత్యకుమార్ యాదవ్**



**ధర్మవరం మేజర్ న్యూస్** : కేతిరెడ్డి నీవు నియోజకవర్గానికి ఏమి అభివృద్ధి చేశావు, ఎంత దోచుకున్నావో చర్చకు సిద్ధమా అంటూ ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ సవాల్ విసిరారు. శుక్రవారం ధర్మవరంలోని శారదానగర్లోని నూతన బీజేపీ కార్యాలయాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా సత్యకుమార్ మాట్లాడుతూ... కేతిరెడ్డి అవినీతి, భూకబ్జాలు, దోపిడీపై ఎంత మాట్లాడుకున్న తక్కువేనన్నారు. రూ.5100 కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి చేశానని, కేతిరెడ్డితక్కువేనన్నారు. రూ.5100 కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి చేశానని, కేతిరెడ్డి అభూత కల్పన చెబుతున్నారు. అదే సొమ్మును అవినీతి, భూ కబ్జాల ద్వారా దోపిడీ చేసి పొరపాటున అభివృద్ధి అంటూ మాట్లాడుతున్నారని ఆయన వ్యంగోక్తులు విసిరారు. రూ.3200 కోట్లతోసంక్షేమపథకాలు చేశారని ప్రగల్భాలు పలుకుతున్నారు. ఎక్కడ రహదారులు నిర్మించారో, ఎక్కడ ఆస్పత్రిలు ఏర్పాటుచేశారో, ఎంత సొమ్ము దోచుకున్నారో చెప్పాలన్నారు. నీవు దోచుకున్న సొమ్మును బ్యాలెన్స్ సీటు చూపిసు బిన్నావన్నారు. నీ మోసాలను, నీ అక్రమాలను ప్రశ్నించడానికి నేను సిద్ధంగా ఉన్నానన్నారు. నియోజకవర్గంపై పూర్తీ అవగాహన వచ్చిన వెంటనే ప్రజలందరిని కలుసుకుని నీపై చార్జ్‌సీటు వేయడమే కాకుండా నీవు దోచుకున్న 500 ఎకరాలు కూడా కక్కిస్తానన్నారు. నన్ను నాన్‌లోకల్ అంటావా? మీ ఎంపీ అభ్యర్థి ఎవరు పక్క రాష్ట్రం నుంచి వచ్చిన వారు కాదా, ఇక్కడి నుంచి మీ ఊరు ఎంతుందో మా ఊరు కూడా అంతేఉందన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. మీ మాదిరి దోచుకోవడానికి ఇక్కడికిరాలేదు. ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు సమస సేవకుడిగా ఉండటానికే వచ్చా నన్నారు. నీ అహంకారంగురించి ప్రజలు చర్చిం చుకుంటుంటే ఏదో అనుకున్న తాగునీరు అడిగితే చిత్రావతికి పొమ్మంటావా, నీవు కుర్చుంటే మరొకరికి కుర్చి వేయవా అంటూ ఆయన ప్రశ్నల వర్షం కురిపించారు. మీ కమిషన్ల, కబ్జాల బాగోతాన్నిత్వరలో ఒక్కొక్కటి బయటపెడతానని ఆయన హెచ్చరించారు. వైఎస్ జగన్ కరెంటు కూడా ఇవ్వలేని అసమర్థుడిగా మిగిలి పోయారన్నారు. సోలార్ ప్లాంటు అని చెప్పిరెండున్నర లక్షల ఎకరాల ప్రభుత్వ అసైన్డ్ భూములను దోచేశావ్, వాటిని ఆదారాలతో సహ సేకరించి జైలుకు పం పడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల బీజేపీ అధ్యక్షులు శ్రీనివాసులు, జీఎంశేఖర్, మాజీ ఎమ్మెల్యే పార్థసారధి, టీడీపీనాయకులు కమతం కాటమయ్య, చిగిచెర్ల ఓబిరెడ్డి, పణికుమార్, జింకాచంద్ర,సాకే ఓబులేశు కొత్తపేట ఆది, రాంపురం శీన, బొట్టు కిష్ట తదితరులు పాల్గొన్నారు.





**రాయలసీమ పెండింగ్ ఇరిగేషన్**

# ప్రాజెక్టులను పూర్తి చేయండి...

**నూతన రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి మెడ రఘునాథ్ రెడ్డికి..**

**టీటీడీ నార్త్ ఇండియా ఎల్ఏసి వైస్ ప్రెసిడెంట్ బండ్లపల్లి మదన్మోహన్ రెడ్డి, అఖిలభారత పంచాయితీ పరిషత్ కన్వీనర్ అన్నమయ్య**

**జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు చిదంబర రెడ్డి వినతి**

**అనంతపురం, మేజర్ న్యూస్** : రాజ్యసభ సభ్యులుగా నూతనంగా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేసిన వై వి సుబ్బారెడ్డి, మెడ రఘునాథ్ రెడ్డి లను టీటీడీ నార్త్ ఇండియా ఎల్ఏసి వైస్ ప్రెసిడెంట్ బండ్లపల్లి మదన్మోహన్ రెడ్డి, అఖిలభారత పంచాయితీ పరిషత్ కన్వీనర్ అన్నమయ్య జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు చిదంబర రెడ్డి లు పార్లమెంట్ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వారికి శాలువాలు కప్పి సత్కరించారు. రాయలసీమలో పెండింగ్ దశలో ఉన్న హంద్రీనీవా సుజల స్రవంతి కాలువలు, ఝరీకోన తాగు తాగునీరు ప్రాజెక్టు ప్రాజెక్ట్, అన్నమయ్య జిల్లాలో పరిశ్రమల ఏర్పాటు తదితర ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

### జిల్లేడు గుంట శ్రీ ఆంజనేయస్వామి

## ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు

### – రూ.1031427.00 దేవస్థానంకు ఆదాయం



మడకశిర మేజర్ న్యూస్ : అంతర్ రాష్ట్ర భక్తుల ఆరాధ్య దైవంగా ప్రముఖ ఆధ్యాత్మిక దేవాలయంగా పరిడవిల్లు వస్తున్న జిల్లేడు గుంట శ్రీ ఆంజనేయ స్వామి ఆలయదేవస్థానం ఆలయ ప్రాంగణంలో శుక్రవారం హుండీ ఆదాయం లెక్కింపును చేపట్టారు. హుండీ లెక్కింపు ఉదయం పది గంటలకు ప్రారంభం కాగా మధ్యాహ్నం వరకు కొనసాగింది. ఈ నేపథ్యంలోనే శుక్రవారం ఉదయం హుండీ లెక్కింపు చేపట్టగా రూ1031427.00 లు ఆదాయం చేకూరిందని కార్య నిర్వహణ అధికారి నరసింహమూర్తి తెలిపారు. కాగా ఇదే రోజు భక్తరహళ్ళి శ్రీ లక్ష్మీ నరశింహ స్వామి ఆలయం హుండి శుక్రవారమే లెక్కించాల్సి వుండగా సమయాభావం కావడంతో అనివార్య కారణంగా శనివారం వాయిదా వేసినట్లు చెప్పారు. శుక్రవారం నిర్వహించిన హుండీ ఆదాయం లెక్కింపులో ఆలయ పాలక మండలి తాత్కాలిక చేర్మేన్ నాగభూషణ, సర్పం చ రామాంజి, స్టూడియో నర్సేగౌడు, భక్తులు పాల్గొ న్నారు.

## బిజెపిలో చేరిన బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవుల చక్రధర్ యాదవ్, వాల్మీకి నాగేంద్ర, రామాంజనేయ ఆచారి, ప్రదీపు, శుక్రవారం బిజెపి జాతీయ కార్యదర్శి, ధర్మవరం టిడిపి జనసేన బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సత్య కుమార్ సమక్షంలో బిజెపిలో చేరారు. ఆయన వారికి కండువాలు వేసి సాధారణంగా బిజెపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చక్రధర్ యాదవ్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు, సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరామని, జిల్లాలో బిజెపి బలోపేతానికి తమ వంతుగా కృషి చేస్తామని తెలిపారు. ధర్మవరం నియోజకవర్గంలో సత్య కుమార్ గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు.

### వైసీపీ జిల్లా కార్యాలయంలో

## ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నగరంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో దేశ మాజీ ఉప ప్రధాని, స్వతంత్ర సమరయోధులు డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి వైసిపి పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షులు పైలా నరసింహయ్య, పార్లమెంట్ అభ్యర్థి మాలగుండ్ల శంకర్ నారాయణ, జడ్పీ చైర్మన్ గిరిజమ్మ, ఏ డి సి సి బి చైర్మన్ మాను కింద లిఖిత, మాజీ చైర్మన్ మామిడి వీరాంజనేయులు, డిప్యూటీ మేయర్ కోగటం విజయ భాస్కర్ రెడ్డి , జోనల్ ఇన్చార్జులు బిసి రమేష్ గౌడ్, బోయ రాజారామ్, ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు ఎగ్గుల శ్రీనివాసులు తదితరులు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఉమ్మడి మదన్ మోహన్ రెడ్డి,జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ వెన్నపూస రామచంద్రారెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుద్రంపేట పురుషోత్తం ,రాష్ట్ర కార్యదర్శి బంగి సుదర్శన్, ఎస్సీ విభాగం జిల్లా కార్యదర్శి బండారు శోభారాణి, ఎస్సీ విభాగం నాయకురాలు ఉషా, కుమ్మరి ఓబులేసు, గుర్రప్ప, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

### – 10 మంది అరెస్టు... రూ. 1,27,640/- నగదు, 10 సెల్ ఫోన్లు స్వాధీనం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ఐదవ రోడ్డులోని ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నట్లు పక్కా సమాచారం అందుకుని త్రీటౌన్ సి.ఐ ధరణీ కిశోర్ ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాల జోలికెళితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన త్రీటౌన్ సి.ఐ ధరణి కిషోర్. త్రీటౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో ఎక్కడైనా మట్కా, పేకాట, గంజాయి విక్రయాలు జరుగుతుంటే తన ఫోన్ నంబర్ 9490618679 తెలియజేయాలని విజ్ఞప్తి చేసిన సి.ఐ ధరణీ కిశోర్ ... వెంటనే చట్ట వ్యతిరేక కార్యకలాపాల కట్టడికి చర్యలు తీసుకోవడంతో పాటు సమాచారం పంపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.



# వైభవంగా సీతమ్మ వారికి సారె సమర్పణ



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** రామాయణ కథా నాయకీ అయెనిజ భూమాత పుత్రిక, మహా సాధ్వి శ్రీ రాముని పట్ట మహిషి అయిన సీత దేవి గురుంచి తలచుకోడమే పుణ్యం అని, అటువంటి లిసీతాదేవికి 60 సంవత్సరాలకు ఒక సారి వచ్చేటువంటి జన్మ నక్షత్రం శోభకృత నామ సంవత్సరం (పాల్గుణ మాసం) ద్వాదశి రోజు ఈ దినం కొత్త ఊరు అమ్మవారి శాలలో సీతమ్మకు సారె సమర్పణ కార్యక్రమం సాయి ట్రస్ట్ ఆద్వర్యంలో కొత్తూరు అమ్మవారి శాల వారు , శ్రీ వాసవి మహిళా మండలి వారి సహకారంతో రాష్ట్రము లోనే మొట్ట మొదటి సారిగా ఘనంగా నిర్వహించారు. ఉదయం 8 గం.ల నుండి శ్రీ రామ దండు వారిచే 108 సార్లు తారక మంత్ర పారాయణం అనంతరం చిన్న జీయర్ స్వామి వారి శిష్యులు మధుసూధనా చార్యులు మరియు వారి బృందం చే సీతారాములకు ఎదుర్కోలు ఉత్సవం, కళ్యాణం, పట్టాభిషేకం, అనంతరం 11 గం.ల నుండి దాదాపు 600 మంది మహిళలు 900 రకాల పిండి వంటలతో మరియు చీర, ఒడిబియ్యం సారె గా సమర్పించారు. ఈ కార్యక్రమానికి వాఖ్యతగా శ్యామ సుందర శాస్త్రి, అల్ ఇండియా రేడియో వ్యక్త వ్యవహరించారు. కార్యక్రమం అనంతరం 900 మహిళలకు సీతమ్మ వారికి సమర్పించి సారె ను వడి బియ్యం గా అందచేసారు. అనంతరం మహా మంగళ హారతి, ప్రసాద వినియోగం, నారాయణ సేవ కార్యక్రమం నిర్వహించమని సాయి ట్రస్ట్ అద్యక్షుడు జయసాయి కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్య వైశ్య సంఘం అద్యక్షులు గోపా మచ్చ నరసింహులు,కార్యదర్శి ఆంజనేయులు, వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు నిర్మల సభ్యులు, కార్యదర్శి అమృతవల్లి, యువజన సంఘం సభ్యులు సాయి ట్రస్ట్ సభ్యులు రాఘవేంద్ర, నారాయణ నాయక్, రామ్ కుమార్, వీరేశ్, శ్వేతా రాఘవేంద్ర పాల్గొన్నారు.

### సీతమ్మ వారికి సారె కార్యక్రమానికి 4 ప్రపంచ రికార్డ్స్

రాష్ట్రంలోనే మొట్ట మొదటిసారిగా నిర్వహించిన సీతమ్మకు సారె సమర్పణ కార్యక్రమం 4 ప్రపంచ రికార్డ్స్ సొంతం చేసుకుంది. అందులో మొదటిది తెలుగు బుక్ అఫ్ వరల్డ్ రికార్డ్స్ ఈ అవార్డు ను తెలుగు బుక్ అఫ్ వర్డ్ రికార్డ్స్ కో ఆర్డినేటర్ ఆనంద చేతుల మీదుగా అందచేసారు, అదేవిధంగా మనం బుక్ అఫ్ వరల్డ్ రికార్డ్స్, లండన్ బుక్ అఫ్ వరల్డ్ రికార్డ్స్, %ఖూఖా% బుక్ అఫ్ వరల్డ్ రికార్డ్స్ ను జాతీయ స్వచ్ఛంద సంస్థల ఉపాధ్యక్షులు మరియు మనం బుక్ అఫ్ వరల్డ్ రికార్డ్స్ డైరెక్టర్ సుబ్బా రెడ్డి వాసవి మహిళా మండలి సభ్యుల కు ,సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ కు అందచేసారు.

# విస్తృత ప్రచారంతో దూసుకుపోతున్న ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట

### – బ్రహ్మరథం పడుతున్న ప్రజలు



**కదిరి, మేజర్ న్యూస్ :** కదిరి తెలుగుదేశం, బిజెపి, జనసేన ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ ప్రచారాన్ని దూకుడుగా కొనసాగిస్తున్నారు. శుక్రవారం తలుపుల మండలంలోని పోలతల వాండ్లపల్లి పంచాయతీలోని కాశిలోపల్లి, తురకవాండ్లపల్లి, పొలతలవాండ్లపల్లి, వీర మల్లయ్య గారి పల్లి, దేవరపల్లి, నాయ నవారిపల్లి గ్రామాలలో ప్రచారాన్ని నిర్వహించగా.. గ్రామాల ప్రజలు బ్రహ్మరథం పట్టారు. కందికుంట వెంకట ప్రసాద్ (అన్న) మా గ్రామాలకు ప్రచారానికి వచ్చారని.. మహిళలు ఎదురవెల్లి హారతులు పట్టి స్వాగతించారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా కందికుంట వెంకటప్రసాద్ సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయా గ్రామాల్లోని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. తాగునీరు, రోడ్డు సౌకర్యం పై గ్రామాల ప్రజలు కందికుంట దృష్టికి తీసుకువ చ్చారు. ప్రజా సమస్యలే పరిష్కారమే ధ్యేయంగా తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అత్యధిక మెజార్టీ సాధించేలా ఓట్లు వేయాలని.. మీ ఒటే ఆయుధమని.. మీ భవిష్యత్తు మార్చే ఓటును తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుపై వేయాలని సూచిం చారు. వైసిపి ప్రభుత్వం అన్ని వర్గాలను దగా చేసిందని, వైసీపీని వచ్చే ఎన్నికల్లో ఓడించాలని ప్రజలను కోరారు. తాను ఎమ్మెల్యే అయిన వెంటనే ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని, 20 ఏళ్ల పాటు మీ సేవలో ఉన్నానని.. నియోజకవర్గంలో పట్టున్న నాయకుడి గా కొనసాగుతున్న తనకు చట్టసభల ద్వారా మరింతగా సేవ చేసే భాగ్యం కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు టిడిపిని వీడి కందికుంట సమక్షంలో పార్టీలకు చేరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 7న హోమియో పితామహులు డాక్టర్ హనెమాన్ జయంతి..

### – సీనియర్ హోమియోపతి ఫిజీషియన్ డాక్టర్ పోగుల కుమారయ్య



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** హోమియో వైద్య పితామహులు డాక్టర్ క్రిస్టియన్ ఫెడరిక్ శామ్యూల్ హనెమాన్ జయంతి వేడుకలను ఈనెల 7వ తేదీన ఆదివారం ఉదయం 10 గంటలకు అనంతపురం కమలానగర్ సద్గురు శ్రీ రాజ్య లక్ష్మమ్మ ప్రణవ లీల ఆధ్యాత్మిక ఆశ్రమంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు సీనియర్ హోమియోపతి ఫిజీషియన్, రాష్ట్రీయ ఆయుష్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతిక్ ఫిజీషియన్స్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ పోగుల కుమారయ్య తెలిపా రు. మన అందరి ఆరాధ్య దైవమైన డాక్టర్ హనెమాన్ 269వ జయంతి వేడుకల్లో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరుగుతుం దన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పోగుల కుమారయ్య మాట్లాడుతూ.. 2024 సంవత్సరం ప్రధాన థీమ్ లో భాగంగా వరల్డ్ హోమియోపతి అవేర్నెస్ ఆర్గనైజేషన్ వారు హోమి యోపతి వైద్యం స్త్రీల ఆరోగ్యానికి సంబంధించిన మానసిక ఆరోగ్య సమస్యలపై అత్యవసర పరిస్థితులకు ఎంతో గొప్పగా పనిచేస్తుందని.. హోమి యోపతి వైద్యం ఎంతో ఎఫెక్ట్ గా, సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా, మనిషిని, మనిషి యొక్క వ్యక్తిత్వాన్ని పరిగణీలోకి తీసుకొని.. యాంగ్జైటీ, డిప్రెషన్లను తొలగించే పొటెం డైజేషన్ రూపములో ఉండే శక్తివం తమైన విధానం హోమియోపతి వైద్య విధానమని దీనిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చిం దన్నారు. హోమియోపతి పరిశోధకు లు, మద్దతుదారులు, వైద్యులు ఈ కార్యక్ర మంలో పాలుపంచుకొని ప్రజల ఆరోగ్యం హోమి యోపతి పాత్ర గురించి మరింత అవగాహన పెంపొందించాలని సూచించారు.

## తాగుబోతు వీరంగం

### – ఆలస్యంగా బయలుదేరిన రైలు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: ఓ తాగుబోతు రైలు పట్టాలపై వీరాంగం సృష్టించడంతో గుంతకల్లు నుంచి తిరుపతి వెళ్లాల్సిన రైలు అరగంట పాటు ఆగిపోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఆలస్యంగా అందిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ధర్మవరానికి చెందిన ఓ తాగుబోతు గురువారం రాత్రి 10 గంటల సమయంలో కదిరి రైల్వే గేటు సమీ పాన పట్టాలపై పడు కుని హల్చల్ చేయడం జరిగింది. స్టేషన్ నుండి రైలు వస్తున్న అతడు పట్టాలపై నుండి తొల గిపోకుండా పట్టాల మధ్యలో పడుకొని ఉండడం గమనించిన డ్రైవర్ రైలును ఆపడానికి ప్రయత్నిం చిన ఆ సమయానికి అతడి పైనుండి రైన్ ఇంజన్ ముందుకు వెళ్లడం జరిగింది. పరిస్థితి గమనించిన డ్రైవరు స్థానిక సిబ్బంది రైలును వెనుకకు పంపి పట్టా లపై ఉన్న వ్యక్తిని అదుపులోకి తీసు కోవడం జరిగిందని, అనంతరం అతనిని స్థానిక రైల్వే స్టేషన్‌కు తరలించడం జరి గిందని తెలియ వచ్చింది. శుక్రవారం ఉదయం అతడిని రైల్వే పోలీసులు ధర్మవరానికి తరలించినట్లు తెలియ వచ్చింది.

# టిడిపి నుండి వైసీపీలోకి 226 కుటుంబాలు

## -మంత్రి ఉషశ్రీచరణ్



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సోమందేపల్లి మండల పరిధిలోని నాగినాయని చెరువు, గుడిపల్లి, తుంగోడు వెలిదడకల, పందిపర్తి, చాలుకూరు, నడింపల్లి, మండ్లి, చల్లాపల్లి, మాగేచెరువు పంచాయతీలలో ఆయా గ్రామానికి సంబంధించిన 226 కుటుంబాలు సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై రాష్ట్ర అభివృద్ధి సీఎం జగనన్నతోనే సాధ్యం అని నమ్మి నేడు టీడీపీ పార్టీ వీడి రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పెనుకొండ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కే.వి.ఉషాశ్రీచరణ్ ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణరెడ్డి, మాజీ కన్వీనర్ వెంకటరత్నం, జెడ్పిటిసి అశోక్, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు వేణు, పోలేపల్లి నరసింహులు, జగదీష్, చెన్నకేశవులు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# చేనేత విభాగపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైసీపీకి గుడ్ బై

**-పార్టీలో తగిన గుర్తింపు లేనందునే రాజీనామా**



**ధర్మవరం మేజర్ న్యూస్** ధర్మవరంలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. ఆ పార్టీ చేనేత వర్గానికి చెందిన సీనియర్ నాయకులు పార్టీ ఆవిర్భావించినప్పటి నుంచి జెండా మోసి కష్టపడి పార్టీ బలోపేతానికి కృషిచేసిన గిర్రాజునాగేశ్ పార్టీకి గుడ్ బై చెప్పారు. వైసీపీ క్రియాశీలన సభ్యత్వానికి, చేనేత విభాగం రాష్ట్ర ప్రధానకార్యదర్శి పదవికి సైతం రాజీనామా చేశారు. శుక్రవారం స్థానిక శమీనారాయణస్వామి ఆలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయనమాట్లాడారు... సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీలో ఉంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిన తరువాత ఆ పార్టీలో ఉంటూ ధర్మవరంలో మొట్టమొదట జెండా కట్టానన్నారు. అప్పట్లో పార్టీని బలోపేతం చేయడంలో తన కృషిఎంతుందో నియోజకవర్గ ప్రజలందరికి తెలుసన్నారు. ధర్మవరంలో చేనేతలసమస్యలపై జగన్ 2009లో దీక్ష చేసినప్పుడు, పాదయాత్ర, ఓదార్పుయాత్రలో కూడా తాను ముంది డి పాల్గొన్నానన్నారు. పార్టీ కోసం సర్వస్వం కోల్పోయిన స్థానికంగా కొందరి వ్యవహారాల వల్ల తమలాంటి వాళ్లను ఎదగనీయకుండా చేశారన్నారు. ఇటీవలబత్తలపల్లికి సీఎం జగన్ వచ్చినప్పుడు తనను కొందరు వ్యక్తులు కలవనీయకుండా చేయడం తన మనసును ఎంతో కృంగతీసిందన్నారు. దీంతో మనసు విరిగిపోయి పార్టీలో ఉండకూడదు అని నిర్ణయించుకున్నానన్నారు. ఇలాగే పార్టీలో కొనసాగితే బీసీలకు, చేనేతలకు గుర్తింపు ఉండదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జగన్ ధర్మవరంకు వచ్చినప్పుడు సభ జరుగుతుండగా అప్పుడు కాంగ్రెస్లో ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యే కేతిరెడ్డి కరెంటు లేకుండా చేశారన్నారు. ప్రస్తుతం వాళ్లే వైసీపీని ముందుండి నడిపించే పరిస్థితి దాపురించిందన్నారు. తానెప్పుడు పదవులు కోరుకోలేదని, చేనేతలు బాగుండాలనే ఆ పార్టీలో పనిచేశానన్నారు. అయితే ధర్మవరంకు బీసీ అభ్యర్థి సత్యకుమార్ను కలిశానని తక్షణమే వైసీపీ గ్రూపులలో నా నెంబర్నే తొలగించారన్నారు. అంతేకాదు సత్యకుమార్ యాదవ్ను కలిసిప్పటి నుంచి బెదిరింపుకాల్ వచ్చాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే పార్టీకి రాజీనామా చేస్తున్నానన్నారు. త్వరలో మా బంధువులు, మిత్రులు, శ్రేయోబిలాషులతో చర్చించి ఏ పార్టీలో చేరేది నిర్ణయం తీసుకుంటానన్నారు.

# సవితమ్మ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



**రొద్దం, మేజర్ న్యూస్ :** పెనుగొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సవితమ్మ పవిత్రమైన రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం మైనారిటీలకు శుక్రవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కవితమ్మ భర్త వెంకటేశ్వర్లు హాజరై ముస్లిం మైనార్టీలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మత పెద్దలు వెంకటేశ్వరులకు శాలవ పూలమాలతో సన్మానించారు. ప్రార్థన అనంతరం భోజనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు మాధవ నాయుడు, చంద్రమౌళి, శ్రీనాథ్, ఈ శ్రీ హరీష్, కే చెన్నకేశవులు, తిరుపాల్ నాయుడు, అశ్వత్ నారాయణ, అక్బర్, నజీర్, ముస్లిం మైనారిటీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేసిన బికె



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సోమందేపల్లి మండలం నల్ల గొంద్రాయనపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడు గంగాధరప్ప ప్రమాదవశాత్తు కిందపడి గాయపడి ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంట్లో విశ్రాంతి తీసు కుంటుండగా విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ, బిజెపి, జనసేన ఉమ్మ డి హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బికె.పార్థసారథి అక్కడికి వెళ్లి పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బివి వెంకటరాముడు, నియోజకవర్గ పరిశీలకులు నరసింహారావు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రం బాగుండాలంటే టీడీపీని ఆదరించాలి



**పరిగి, మేజర్ న్యూస్ :** రాష్ట్రం బాగుండాలన్న, నియోజ కవర్గం అన్ని విధాలా అభివృ ద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని టీడీపీ నాయ కులు పేర్కొన్నారు. పరిగి మండలంలోని శ్రీరంగ రాజు పల్లి పాపిరెడ్డి పల్లి గ్రామంలో నాయకులు, కార్య కర్తలు ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ యువతకు జాబు రావాలన్నా, రాష్ట్రానికి పరిశ్రమలు రావాలన్నా టీడీపీ అధికారంలోకి రావాలని పిలుపునిచ్చారు. ఒక్క చాన్సతో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అరాచకాలు, అప్పులతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని టీడీపీ జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన సవితమ్మ, ఎంపీ అభ్యర్థి బికె పార్థసారధికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఇప్పుడు రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టీడీపీ అధినేత చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, మాజీ సర్పంచులు తెలుగుదేశం జనసేన, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 360 మందికి శ్రీ సత్య సాయి సేవ సమితి నిర్వాహకులు భోజనపు ప్యాకెట్లను, వాటర్ ప్యాకెట్స్ లను వైద్యులు సిస్టర్ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ నాటి ఈ సేవా కార్యక్రమానికి సేవాదాతగా శ్రీ జూలర్స్-మోకా అనురాధ మురళీధర్ వారి విరాళము ద్వారా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, దాతకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ మాధవి, డాక్టర్ నజీర్లు మాట్లాడుతూ శ్రీ సత్యసాయి సేవా సమితి చేస్తున్న సేవలు రోగులకు వరము లాగా మారాయని, వీరి సేవలు మరపురానివని తెలుపుతూ ఆసుపత్రి తరఫున వారు కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 27 మంది సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళులు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు సంఘసంస్కర్త రాజకీయ వేత్త అయిన బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతిని యుటిఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు సెట్టిపి జయ చంద్రారెడ్డి, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిశేషు, ఎన్జీవో నాయకులు డాక్టర్ ఉరుకుందప్ప, మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో జోన్ యూటీఎఫ్ నాయకులతో కలిసి స్థానిక యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి, నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామును స్ఫూర్తిగా ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జోన్ యూటీఎఫ్ నాయకులు రామకృష్ణ నాయక్, ఆంజనేయులు, రాంప్రసాద్, సాయి గణేష్, హెచ్. రామాంజనేయులు నాగేశ్వర్ రెడ్డి, వి. రామాంజనేయులు, కృష్ణ తేజ ,వేణుగోపాల్, ప్రదీప్, ఉమామహేశ్వర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి టిడిపి తోనే సాధ్యం..

**-ఎంసీ పల్లిలో భవిష్యత్తుకు గ్యారెంటీ...**



**రామగిరి మేజర్ న్యూస్:** మాజీ మంత్రి పరిటాల సునీతమ్మ ఆదేశాలు మేరకు ఎల్ నారాయణ చౌదరి ఆధ్వర్యంలోరామగిరి మండలం "ఎంసీ పల్లి పంచాయితీ గరిమేకలపల్లి గ్రామంలో శుక్రవారం "బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ" కార్యక్రమాన్ని నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో భాగంగా బాబు షూరిటీ మరియు "సూపర్ సిక్స్" పథకాలను ప్రజలకు వివరిస్తూ కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి టిడిపి తోనే సాధ్యమని టిడిపి విజయానికి కృషి చేయాలని భారీ సందర్భంగా ప్రజలకు తెలియజేశారు. అలాగేసచివాలయాలు అలాగే కొనసాగిస్తాము, ఇప్పుడు వస్తున్న పథకాలు కూడా కొనసాగిస్తూ అదనంగా సూపర్ సిక్స్ పథకాలు ఇస్తామని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రామ్మూర్తి నాయుడు మండల కన్వీనర్ సుధాకర్ మండల ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్ మండల తెలుగు యువత అధ్యక్షులు లింగా శ్రీధర్ నాయుడు మండల క్లస్టర్ శివకుమార్, ఎంపీపీ పరంధాం, మాదాపురం శంకర స్థానిక మాజీ సర్పంచ్ ముత్యాలు సుబ్బరాయుడు గురు గోపాలప్ప గెద్ది నారాయణ ఆదిశేషులు వెంకట్రాంరెడ్డి హనుమంతు మారుతి సత్యనారాయణ శ్రీనివాసులు మండల నాయకులు మరియు ఎంసిపల్లి పంచాయతీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## నేడు భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొననున్న పరిటాల సునీత



**రామగిరి మేజర్ న్యూస్:** తెలుగుదేశం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బాబు షూరిటీ భవిష్యత్తుకు గారిని కార్యక్రమంలో భాగంగా నేడు రామగిరి మండలం పోలేపల్లి లో జరిగే భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమానికి మాజీ మంత్రి పరిటాల సునీత ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారు అని మండల కన్వీనర్ సుధాకర్ మండల ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది మారుతి ప్రసాద్ తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు తెలిపారు. వారు మాట్లాడుతూ పోలేపల్లి పంచాయతీలోని బాబు శృతి భవిష్యత్తుకు గ్యారెంటీ మరియు సూపర్ సిక్స్ కార్యక్రమం రెండు గంటలకి చెర్లోపల్లి పాపిరెడ్డి పల్లి పోలేపల్లి అక్కంపల్లి గ్రామాలలో కొనసాగుతుంది కావున మండలంలోని టిడిపి కార్యకర్తలు అభిమానులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని వారు తెలియజేశారు.

## సూపర్ సిక్స్ పథకాలపై ఇంటింటి ప్రచారం



తనకల్లు, మేజర్ న్యూస్ : 2024 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ అన్ని వర్గాలను దృష్టి లో ఉంచుకొని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన బాబు షూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాల్లో భాగంగా సూపర్ సిక్స్ హామీలపై ఇంటింటికి తిరుగుతూ మహిళా మండలి నాయకురాలు తోట సరోజమ్మ తన బృందంతో విస్తృత ప్రచారం శనివారం చేపట్టారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ రైతుకు ప్రతి ఏటా 20 వేల రూపాయలతో పాటు ప్రతి ఇంటికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు,ప్రతి మ హిళకు నెలకు 1500 రూపాయలు, యువ తకు ఉపాధి లేదా మూడు వేల రూపా యల నిరుద్యోగ భృతి, స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి 15000 రూపాయలు అందించడమే గాక రాష్ట్రంలోని మహి ళలందరికీ ఎక్కడికి వెళ్లాలన్నా ఉచిత బస్సు ప్రయాణం కార్య క్రమాలు తెలుగుదేశం పార్టీ చేపడుతుం దన్నారు. 2024లో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడుతుం దని కదిరి నియోజక వర్గంలో కందికుంట వెంకట ప్రసాద్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి కదిరిని ప్రభుత్వంలో భాగ స్వామ్యం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహి ళా మండలి నాయకు రాలు తోట సరోజమ్మ, జయమ్మ తో పాటు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పల్లె సమక్షంలోటిడిపిలో చేరిక



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సమ క్షంలో శుక్రవారం మండల పరిధిలోని డబరువారి పల్లి, మల్లెలవాండ్లపల్లి గ్రామాల కు చెందిన పలువురు వైసిపి నాయకులు ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీ లో చేరారు. వీరికి మాజీ మంత్రి పల్లె టిడిపి కండువాలు వేసి సాధారంగా ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూప ర్ సిక్స్ హామీల వల్ల మేము పార్టీలో చేరు తున్నట్లు వారు చెప్పా రు. మీకు అన్ని విధా లుగా అండగా ఉంటా నని, పార్టీ తరపున సహాయ సహకారాలు అందిస్తానని ఆయన వారికి అభయమి చ్చారు. పార్టీలోకి చేరిన వారు, శివారెడ్డి, రవీంద్రారెడ్డి, మహేశ్వ ర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, మహేష్, తో పాటు పలువురు జనసేన నాయకులు చేరిక. క్రమంలో కన్వీనర్ జయచంద్ర, మాజీ జెడ్పిటిసి పిట్ట ఓబుల రెడ్డి, కృష్ణమూర్తి, దిగు పల్లి అంజనప్ప, నారా యణరెడ్డి, అబ్బులు, మాజీ మండల కన్వీ నర్ రాజారెడ్డి, చంద్రశే ఖర్ రెడ్డి, రామానా యుడు, శివారెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## కావమ్మ, మారయ్య తిరుణాలకు అంకురార్పణ





**నంబులపూలకుంట, మేజర్ న్యూస్:** మండల కేంద్ర సమీపాన కొత్త రోడ్డు వద్ద వెలసిన కావమ్మ, మారయ్య తిరుణా లకు శుక్రవారం అంకు రార్పణ చేశారు. తిరుణాల మహోత్స వం ఈనెల 12వ తారీకు నుండి 15 తేదీ వరకు మూడు రోజుల పాటు ఘనంగా నిర్వ హించనున్నట్లు ఆల య కమిటీ సభ్యులు తెలిపారు. 12న గ్రామ దేవతలకు పూజ,అనం తరం కావమ్మ మార య్య కథా కాలక్షేపం. 13న కళ్యాణం, ఊరే గింపు, సార పంచుట కార్యక్రమం. 14న అభిషేకం, పూజా కార్యక్రమం. 15న అగ్ని గుండ ప్రవేశం కార్య క్రమాలు నిర్వహించ బడునని తెలిపారు. కావున భక్తాదులం దరూ పాల్గొని శ్రీ కావమ్మ, మారయ్య తిరుణాల మహోత్స వాన్ని దిగ్విజయం చేయవలసిందిగా కోరారు.

### తిరుణాలకు రూ.పదివేలు విరాళం

కదిరి నియోజకవర్గం నంబులపూలకుంట మండల కేంద్రానికి సమీపంలో ఉన్న కొత్త రోడ్డు వద్ద సువిశాల పాపాఘ్ని నది తీరాన వెలసిన శ్రీ కావమ్మ, మారయ్య స్వామి వారికి ప్రతి ఏటా వైభవంగా భక్తి శ్రద్ధలతో అన్ని హంగులతో జరిగే తిరణాల మహోత్సవం. కార్యక్రమంలో భాగంగా నేడు ధ్వజ స్తంభం నిలుపు ఏర్పాటు పూజా కార్యక్రమంలో భాగంగా దేవాలయ పూజారి శ్రీధర్ ఆహ్వానం మేరకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మైనారిటీ కార్యవర్గ సభ్యులు షేక్ బాబ్జాన్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వ హించి కావమ్మ తల్లి ఆశీస్సులు ప్రజ లందరి మీద ఉండాలని కోరారు. తిరుణాల సందర్భంగా ఉత్సవాల నిర్వహణకు రూ . 10 వేలు వంతుగా విరాళంగా అందజేశారు. అనంతరం శ్రీదర్ బాబ్జాన్ ని సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. పూజా కార్య క్రమంలో మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు రమణ, మండల మైనారిటీ మోర్చా అధ్యక్షులు చాంద్ బాషా పాల్గొన్నారు.

# టీడీపీ ఎంపి అభ్యర్థి బీకే పార్థసారథికి ఘనస్వాగతం..



గోరంట్ల, మేజర్ న్యూస్ : హిందూపురం పార్లమెంటు తెలుగుదేశం అభ్యర్థి బికే పార్థసారథికి పార్థుడి సేన అయినటువంటి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఇటీవల త్వరలో జరుగనున్న పార్లమెంటు సార్వత్రిక ఎన్నికల కోసం తెలుగుదేశం పార్టీ తరపున హిందూపురం పార్లమెంటు అభ్యర్థికి అధిష్టానం ఆయనను ప్రకటించడం జరిగింది. సీటు కేటాయింపు అనంతరం తొలిసారిగా గోరంట్ల మండలానికి ప్రచారం కోసం విచ్చేస్తుండడంతో అతని సేన, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ఆయనను ఘన స్వాగతం పలికారు. పూలమాలలు వేసి శాలువాతో సన్మానించి బికే పార్థసారథి నాయకత్వం వర్ధిల్లాలి, చంద్రబాబునాయుడు జిందాబాద్ అని నినాదాలు ఇచ్చారు. కార్యకర్తలను కాపాడడంలోను, ప్రజలకు సేవ చేయడంలోను ఎల్లప్పుడు ముందుండి పార్థసారథిని అధిక మేజార్టీతో గెలిపించుకుంటామని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దేవా నరసింహప్ప, మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి, రాష్ట్ర వాల్మీకి సంఘ కార్యవర్గ సభ్యుడు బెల్లాల చెరువు చంద్ర, పెనుకొండ నియోజకవర్గ మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఫిరోజ్‌ఖాన్, మల్లాపల్లి పంచాయతీ అధ్యక్షులు శ్రీధర్, మాజీ ఎంపిటిసి వెంకటరంగారెడ్డి, ప్రభాకర్, నరసారాం, గంగిరెడ్డి, రామంజినేయరెడ్డి, రెడ్డిచెరువు పల్లి శీనా, బొబ్బిలి రామ్మోహన్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి



కదిరి, మేజర్ న్యూస్ : దేశంలోని షెడ్యూల్ కులాలు, అణగారిన వర్గాల హక్కులతో పాటు, అంటరానివారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నం బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు శుక్రవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో ఆ పార్టీ నాయకులు పరికి సాధిక్ భాష, పట్టణ అధ్యక్షులు జిలాన్ భాష, లీగల్ సెల్ జోనల్ ఇంచార్జ్ లింగాల లోకేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక సామాన్య రైతు కుటుం బంలో జన్మించిన ఆయన రాజ్యాంగ సభ సభ్యుడి హెూదాతో పాటు ఉప ప్రధానిగా ఎదిగిన ఆయన కృషి, పట్టుదల ఎనలేనిదని పేర్కొన్నారు. అలాగే దళితుల సామాజిక, రాజకీయ హక్కుల కోసం వాదించిన ఆయ న జవహర్ లాల్ నెహ్రూ ఏర్పాటు చేసిన తాత్కాలిక ప్రభుత్వ కేబినెట్లో అతి చిన్న వయసులో మంత్రిగా పనిచేసిన గుర్తింపు ఆయనకే దక్కుతుంది అన్నారు. అదేవిధంగా స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశానికి తొలి కార్మికమంత్రి పదవి చేపట్టి ఎన్నో సంస్క రణలు తీసుకురావ డంతోపాటు దేశంలో హరిత విప్లవం విజయ వంతం చేయడంలో ఆయన కీలకపాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో వేముల ఫయాజ్, గోపాలకృష్ణ, ఎన్ భాస్కర్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కొమ్ముగంగాదేవి శంకర్, కౌన్సిలర్లు, నాయకులు ఓం ప్రకాష్, షాను, బొబ్బిలి రవి, మోపురి రాంప్ర సాద్, కలందర్, చెన్నూరు గంగాధర్, నరసింహులు, చిన్న రెడ్డప్ప, తదితరులు పాల్గొన్నారు.

## అనిల్‌కుమార్ పార్థివ దేహానికి పల్లె ఘన నివాళులు

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : శ్రీ భగవాన్ సత్య సాయి బాబా కి అత్యంత సన్నిహితులు ప్రొఫెసర్ అనిల్ కుమార్ భౌతికాయనికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పూల మాల వేసి నివాళులు అర్పించారు. శుక్రవారం ప్రొఫెసర్ అనిల్ కుమార్ మరణ వార్త ను తెలుసుకున్న మాజీ మంత్రి పల్లె పుట్టపర్తి లోని చిత్రావతి రోడ్డు లోనీ అనిల్ కుమార్ నివాసానికి విచ్చేసి అయన భౌతికాయనికి నివాళి అర్పించారు. అక్కడ నుంచి వైకుంత రథం వరకు అనిల్ కుమార్ పాడే మోశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, సత్యసాయి బాబా అనువాదకుడు అనిల్ కుమార్ అందరి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోతారు అని కొనియా డారు. అనిల్ కుమార్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అయన దేవుణ్ణి ప్రార్థించారు.మాజీ మంత్రి తో పాటు టీడీపీ నాయకులు సామకోటి ఆదినారాయణ, శ్రీరామ్ రెడ్డి, మహమ్మద్ రఫీ, పుల్ల ప్ప, దేవనాథ్ రెడ్డి పాల్గొన్నారు.



### నేడు మండలంలో
## దుద్దుకుంట కిషన్ రెడ్డి ఎన్నికల ప్రచారం



అమడగూరు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని గుండువారిపల్లి గ్రామ పంచాయతీ పరిధి లోని మామిడి మాక లపల్లి, గుండువా రిపల్లి, సోల కుంట్ల, కొలిమిరాలపల్లి, గాజు లపల్లి గ్రామాల లో నేడు( శనివారం) పుట్టపర్తి శాసనస భ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తనయుడు దుద్దుకుంట కిషన్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ సూర్య నారాయణ రెడ్డి తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తనయుడు దుద్దుకుంట కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటిం టికి వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన నవ రత్నాలతో పాటు, సంక్షేమ పథకాలు పై వివరిస్తారన్నారు. అలాగే పుట్టపర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తారని ఆయన తెలిపారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు, వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎన్నికల ప్రచారంలో పాల్గొనా లని ఆయన కోరారు.

## ఫుడ్ ఇన్స్పెక్టర్‌గా ఓ వ్యక్తి హల్ చల్

**- దుకాణాల్లో హెూటల్లో వద్ద సొమ్ము వసూలు చేసిన ఆగంతకుడు - పోలీసులకు ఫిర్యాదు**

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో స్థానిక తినుబం డారా లు అమ్మే దుకా ణంలోకి ఫుడ్ ఇన్స్పె క్టర్ నందు ప్రవేశించి దుకాణ యజమానిని బెదిరించి సొమ్ము వసూలు చేసి పరారీ అయిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే.. మండల కేంద్రంలో గురువారం మధ్యాహ్నం రహదారి ప్రక్కనగల తినుబం డారాలు, పలు దుకా ణంలోకి ఫుడ్ కమిటీ చైర్మన్ బోర్డు కలిగిన కారులో వచ్చిన ఆగాంతకుడు తాను ఫుడ్ ఇన్స్పెక్టర్ కార్యాలయం నుండి తనిఖీ నిమిత్తం వచ్చానని, దుకాణం లోని తినుబండారాల నాణ్యతను, వాటి వివరాలను పరిశీలించి నాసిరకంగా ఉన్నా యంటూ కొన్ని స్వా ధీనం చేసుకొని హం గామా సృష్టించాడు. అనంతరం ఎటువంటి కేసులు లేకుండా చూడడానికి పెద్ద ఎత్తున సొమ్ము ఇవ్వాలంటూ ఒత్తిడి చేయడంతో ఆందోళన, ఒత్తిడిలో ఉన్న యజ మానులు పెద్ద ఎత్తున సొమ్ము చెల్లించినట్లు తెలిసింది. సొమ్ము తో ఆగాంతకుడు వచ్చిన కారులో పరారయ్యా డు. కొద్దిసేపటికి తాము మోసపోయి నట్లు గుర్తించిన దుకాణ యజమా నులు పోలీసులను ఆశ్రయించారు. ఓ వ్యక్తి ఫుడ్ కమిటీ చైర్మన్ కారులో వచ్చి తమ వద్ద నగదు దోచుకె ళ్ళాడని వాపోయారు. లిసీఐ యతేంద్ర వివరణలి గురువారం ప్రవీణ్ కుమార్ అనే వ్యక్తి నడుపుతున్న హెూల్సేల్ తినుబండారాల దుకా ణానికి ఏపీ 07 డిజి 0555 ఇన్నోవా కారు లో వచ్చిన ఆగాం తకులు తాము ఫుడ్ సేఫ్టీ అధికారులమని దుకాణంలో నాణ్య తలేని, గడువు తీరిన ఆహార పదార్థాలు విక్రయిస్తున్నారని బెదిరించి 25వేల రూపాయలు ఫైన్ వేస్తున్నామని తెలిపి 12 వేల రూపాయలు వసూలు చేశారన్నారు. అనంతరం వారు వచ్చి న కారులో పరారీ అయ్యారన్నారు. ఈ విషయాన్ని బాధి తుడు సత్యసాయి జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ రామచంద్ర దృష్టికి తీసుకెళ్లగా.. తాము ఎటువంటి దాడులు తనిఖీలు చేపట్టలేదని, వచ్చిన వారు నకిలీ వ్యక్తి గా తేలడంతో మోసపోయినట్లు గుర్తించిన బాధితుడు తమకు ఫిర్యాదు చేశారని, ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేసి దర్యాప్తులో భాగంగా అనుమాని తులను అదుపులోకి తీసుకున్నట్లు పట్టణ సీఐ యతేంద్ర తెలిపారు.

# బాబు షూరిటీలే మన భవిష్యత్తుకు గ్యారంటీలు

**- మరోసారి వైకాపా వస్తే పాలేగాళ్ల రాజ్యం వస్తుందన్న బికే**

**- సంపద సృష్టికర్త బాబుని ముఖ్యమంత్రి చేద్దామని పిలుపు**

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మన రాష్ట్ర మన పిల్లల భవిష్యత్తుకు బాబు ష్యూరిటీలే గ్యారంటీలని తెలుగుదేశం హిందూపురం పార్లమెంటు పార్లమెంటు అభ్యర్థి బికే పార్థసారథి అన్నారు. ఆయన మండల పరిధిలోని వానవోలు, కొలింపల్లి, గుంటిపల్లి, గుంటిపల్లి తాండాలలో ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబువల్లే సాధ్యమవుతుందని, ఒక్కసారి జగన్‌మోహన్ రెడ్డికి అవకాశం ఇచ్చినందుకే 20ఏళ్లు వెనుకబడిపోయిందని, మరోసారి ఈ రాష్ట్రానికి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితే పాలేగాళ్ల పాలన గ్రామాల్లో సాగుతుందని, ప్రజలందరూ గుర్తించి జగన్‌మోహన్‌రెడ్డిని ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కాగానే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తామని ఆయన అన్నారు. కియా వంటి పరిశ్రమలను రాష్ట్రానికి తెచ్చి 50వేల మంది యువతి, యువకులకు ఉద్యోగాలు కల్పించిన ఘనత తెలుగుదేశానికే దక్కుతుందని, అటువంటి వ్యక్తిని ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి చేయాల్సిన అవశ్యకత ఎంతైనా వుందని ఆయన సూచించారు. వైకాపా పార్టీని స్థాపించి పది సంవత్సరాలు అయ్యిందని, స్థానికులకు కాకుండా స్థానికేతరులకు టికెట్టు ఇచ్చిన ఈ వైకాపాకు తగిన గుణపాఠం తెలుపాలని ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ పిలుపునిచ్చారు. ఈ ప్రచారానికి హాజరైన వీరికి ప్రజలు గ్రామగ్రామాలలో హారతులు పడుతు



స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా తేదేపా అధ్యక్షులు బిటి వెంకటరాముడు, పరిశీలకులు నరసింహరాయల్, జిల్లా కార్యదర్శి దేవా నరసింహప్ప, మండల కన్వీనర్ సోమశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి, అసెంబ్లీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ ఖాన్, బిసి కార్యదర్శి గిరిధర్ గౌడ్, మల్లాపల్లి పంచాయతీ అధ్యక్షులు శ్రీధర్, మాజీ సింగల్‌విండో అధ్యక్షులు ఉత్తమ్‌రెడ్డి, బెల్లాల చెరువు చంద్ర, మాజీ సర్పంచులు సుధాకర్ రెడ్డి, నరేశ్, మాజీ వైస్ ఎంపిపి భాస్కర్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి గోపాల్‌రెడ్డి, నరసారాం, ప్రభాకర్, బొబ్బిలిరామ్మోహన్, రంగనాథం, గాన్నరెడ్డి, వృషభదేవుడు, రెడ్డిచెరువు పల్లి శీనా, వేణుగోపాల్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎస్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో పలువురిని పరామర్శించిన అమిలినేని సురేంద్రబాబు..



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** కళ్యాణ దుర్గం అనంతపురం రహదారి హనుమిరెడ్డిపల్లి గ్రామం వద్ద ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదం లో గాయపడిన ఉపాధ్యాయు లను కళ్యాణదుర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సురేంద్రబాబు, అనంత పురం ప్రభుత్వ ఆసుపత్రి లో పరామర్శించారు. ఉపాధ్యాయులతో మాట్లా డి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. అనం తరం వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని ఆయన వైద్యులకు తెలిపారు కడవరకుంట గ్రామం వజ్రకరూరు మండలంలో, గడ్డివాము దగ్ధం కావడంతో మంటలు ఆర్పేందుకు వెళ్లి, అకస్మాత్తుగా మంటల్లో పడి గాయపడిన గోపాల్ అనే వ్యక్తిని సురేంద్రబాబు పరామర్శించారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. మద్దినాయన పల్లి గ్రామానికి చెందిన అనిల్ అనే వ్యక్తి ఊపిరితిత్తుల ప్రాబ్లంతో అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న సురేంద్రబాబు ఆయనను కూడా వెళ్లి పరామర్శించారు.

## రోజువారి నివేదికలను ఎన్నికల కమిషన్‌కు పంపించాలి

**- ఎన్నికల అధికారి అరుణ్ బాబు**



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికలు - 2024 కొరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ నుంచి రోజువారి నివేదికలను ఎప్పటికప్పుడు ఎన్నికల కమిషన్ కు పంపించాలని జిల్లా ఎన్నికల అధికారి అరుణ బాబు తెలిపారు. నియమావళి అమలలో ఎన్నికల నివేదికల సమ ర్పణ, సి. విజిల్, సువిధ యాప్, కంట్రోల్ రూమ్ నిర్వహణ తదితర అంశాలపై ఎన్నికల కంట్రోల్ రూమ్ నుంచి రోజువారి నివేదికలను ఎప్పటికప్పుడు ఎన్నికల కమిషన్ కు పంపించాలన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై వేర్వేరు ఫిర్యాదు వేదికల ద్వారా అందిన ఫిర్యాదులపై జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా శుక్రవారం సాయంత్రం 6 గంటలకు జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్.. ఫిర్యాదుల పరిష్కార నివేదికను విడుదల చేయడం జరిగిందన్నారు.ప్రింట్ మీడియా ద్వారా 94 ఫిర్యాదులు అందగా 94 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగిందని, జిల్లా కాల్ సెంటర్ ద్వారా 1 ఫిర్యాదులు అందగా పరిష్కరించడం జరిగిందన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘించిన ఉద్యోగులు, వాలంటీర్లు, కాంట్రాక్ట్ సిబ్బందిపై చర్యలు చేపట్టడం జరిగిందని,నేటికి 49 మంది వాలంటీర్లు, ఏడు మంది కాంట్రాక్ట్ సిబ్బంది, ముగ్గురు రెగ్యులర్ సిబ్బంది, ఇద్దరు రేషన్ డీలర్లను తొలగించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

## బాబు జగ్జీవన్ రామ్ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలి : ఎస్పి

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ : బాబు జగ్జీవన్ రామ్ అనుసరించిన



ఆదర్శాలు చూపిన సంస్కరణ మార్గాలు నేటి తరం యువత ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి తెలియ జేశారు. స్వర్గీయ డా.బాబు జగ్జీవన్‌రామ్ జయంతి ఉత్సవా లను శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య సమర యోధుడు, భారత మాజీ ఉప ప్రధాని, స్వర్గీయ డా.బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి పురస్కరించుకుని జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి ఐపీఎస్ బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయన నడిచిన బాట, మార్గాలనూ నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎస్పి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎన్ ,విష్ణు , ఆర్ ఐ మహబూబ్ వలి , ఎస్బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, ఎస్బి ఎస్సై ప్రదీప్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**- చిత్రపటానికి పూలమాలలు వేసిన ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట**

కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని టిడిపి, బిజెపి, జనసేన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ నివా సంలో స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాన మంత్రి, భారత రత్న డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పిం చారు. కందికుంట వెంకటప్రసాద్ మాట్లా డుతూ అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పోరాడిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని,దేశానికి ఆయన చేసిన సేవలు ఆదర్శ నీయమని పేర్కొన్నారు. దళితుల అభ్యు న్నతికి బాబు జగ్జీవన్ రామ్ ఎనలేని కృషి చేశారని గుర్తు చేసి,ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయా లని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పి రాజశేఖర్ బాబు, నియోజవర్గ అధ్యక్షులు విశ్వనాథ్, తనకల్లు మండల అధ్యక్షులు చిన్నప్ప, గాండ్లపెంట మండల అధ్యక్షులు గంగాధర్, తలుపుల మండలం అధ్యక్షులు పీ రాజశేఖర్, పార్లమెంట్ ఎస్సీ సెల్ కార్యదర్శి రామాంజనేయులు, కదిరి రూరల్ ఉపాధ్యక్షులు కదిరప్ప, పట్టణ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కళ్యాణ్ కుమార్, ఆంజనేయులు, టైలర్ అంజి, నల్లచెరువు ఎస్సీ సెల్ తిరుపాల్, పార్లమెంటు ఎస్సీ సెల్ కార్యదర్శి రెడ్డప్ప తదితరులు ఎస్సీ సెల్ నాయకులు పాల్గొన్నారు.



# దశాబ్దాల కల నెరవేర్చిన ఎమ్మెల్యే..

**- లోకలైజేషన్ అంటే ఏమిటో తెలుసుకోండి**

**- జియోకు....జీవో కు తేడా తెలుసుకోండి**

**- మరోసారి ప్రజలు టిడిపిని ఇంటికి పంపడం గ్యారెంటీ**

**- ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు.**

గార్లదిన్నె మేజర్ న్యూస్ : శింగనమల చెరువుని లోకలైజేషన్ చేసి ఎన్నో దశాబ్దాల కలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిదని వీటికి సహకరించి పట్టుబట్టి రైతన్నల కలను సహకారం చేసిన ఘనత ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతికి దక్కుతుందని శింగనమల వైఎస్‌ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు అన్నారు. వీరాంజనేయులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన సంక్షేమ పథకాలతో గ్రామాల్లో అడుగడుగునా ప్రజలు నీరాజనం పలుకుతున్నారన్నారు. శింగనమల చెరువుని లోకలైజేషన్ చేసి రైతన్నల కలను నెరవేర్చిన ముఖ్యమంత్రి జగనన్నకు, ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతికి రైతన్నలు కృతజ్ఞతలు తెలియజేశారు. టీడీపీ అభ్యర్థి అర్థం లేని ఆరోపణలు చేస్తూ జియోకి, జీవోకి తేడా తెలియకుండా మాట్లాడడం హాస్యాస్ప



దమన్నారు. కుల,మత పార్టీలకతీతంగా అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందించారో లేదో గ్రామాల్లోకి వెళ్లి అనగాలని సూచించారు. 2014 నుంచి 2019 వరకు ప్రజలు టిడిపి పరిపాలన చూసి విసుగు చెంది 2019లో ఇంటికి పంపిన విషయాన్ని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో కూడా టిడిపిని ఇంటికి పంపడం ఖాయమన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అనేక పదవుల్లో కూర్చోబెట్టిన ఘనత జగనన్నకు దక్కుతుందన్న విషయాన్ని వారికి గుర్తు చేశారు. ఆరోపణలు చేసే ముందు ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకొని మాట్లాడడం మంచిదన్నారు. రానున్న ఎన్నికలలో మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్న కూర్చోవడం ఖాయమని, శింగనమలలో వైఎస్‌ఆర్సిపి జెండా ఎగరవేయడం ఖాయమని తెలియజేశారు.

# చేనేత సమస్యలను సత్యకుమార్ యాదవ్ పరిష్కరిస్తారు

- ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కన్వీనర్ శంకరపు జయశ్రీ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** 56 సంవత్సరాల తర్వాత బీసీకి ధర్మవరంలో టికెట్ రావడం శుభదాయకమని, టిడిపి, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ ధర్మవరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడం హర్షించదగ్గ విషయమని ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ కన్వీనర్ శంకరపు జయ శ్రీ తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ గురువారం జరిగిన ర్యాలీలో మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలతో పాటు ధర్మవరంలోని ప్రజలు చేనేత వర్గానికి చెందిన వందలాదిమంది పాల్గొని, విజయవంతం చేయడం పట్ల వారు కృతజ్ఞతలు తెలియజేశారు. కని విని ఎరుగని రీతిలో ప్రజలు కూడా ఆహ్వానించడం శుభసూచకం అని తెలియజేశారు. కావున బీసీ సోదరులందరూ కూడా సత్యకుమార్ యాదవ్ కు పూర్తి మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. ధర్మవరం స్వర్ణ యుగముగా రాబోతు న్నదని, ఎండలు కూడా లెక్కచేయకుండా వెన్నెలలో నిలబడేలా ప్రజలు ఎదురుచూడడం నిజంగా హర్షించ తగ్గ విషయమని తెలిపారు. అదేవిధంగా చేనేతల సమస్యల యొక్క పరిష్కారానికై వారికి వినతి పత్రాన్ని కూడా అందజేయడం జరిగిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో తప్పనిసరిగా ఈ విషయాన్ని తెలిపి పరిష్కారిస్తారన్న నమ్మకం మాకు ఉందని వారు ఆశాభావాన్ని వ్యక్తం ను చేశారు. రాబోయే కాలంలో ధర్మవరం రూపురేఖలు మారనున్నాయని అన్ని వర్గాల వారికి, రాజకీయాలకు అతీతంగా తగిన న్యాయం చేస్తారని తెలిపారు. కావున ఉమ్మడి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ కు కమలం గుర్తుకే వచ్చే ఎన్నికల్లో ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. విద్యావేత్తలు, యువతి, యువకులు తెలియని వారికి కూడా సత్య కుమార్ యాదవ్ చేసే కృషిని తెలపాలని వారు తెలిపారు. త్వరలో ఆలిండియా ఫెడరేషన్, చేనేత ఐక్యవేదిక ద్వారా వందలాదిమందితో సమావేశాన్ని నిర్వహించి సత్యకుమారి యాదవ కు పూర్తి మద్దతు ప్రకటిస్తామని వారు తెలిపారు. ఇప్పటికే ధర్మవరం నియోజకవర్గం ఎంతో నష్టాన్ని చవిచూసిందని, ఇక ఆ నష్టానికి చెక్ పెట్టే అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ ఏ నని తెలిపారు. కావున నియోజకవర్గ ప్రజలు పై విషయాన్ని గమనించి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో సత్య కుమార్ యాదవ్ ను అధిక మెజార్టీతో కమలం గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ డబ్ల్యూ ఎఫ్ ఆల్ ఇండియా వీవర్స్ ఫెరిడేషన్ రాయలసీమ కోఆర్డినేషన్ సంగారపు జయశ్రీ పల్లం కృష్ణ గడ్డం పార్థసారథి టేకూరు శేషాద్రి గిర్రాజ్ ఆనంద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలతో టిడిపి గెలుపు బాట

**-అభివృద్ధి జరగాలంటే టిడిపి రావాలి**
**-బెలుగుప్ప తాండా, కోనాపురం గ్రామాలలో ఇంటింటికి ప్రచారం నిర్వహించిన విజయ్ సింహ**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బెలుగుప్ప తాండ, కోనాపురం గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టిడిపి ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ కుమారుడు విజయ్ సింహపాల్గొని కార్యక్రమం నిర్వహించారు ముందుగా బెలుగుప్ప తాండ ,కోనాపురం గ్రామంలో నాయకులు, కార్యకర్తలు విజయ సింహకు పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు అనంతరం స్థానిక నాయకులు మండల కన్వీనర్ ప్రసాద్, జిల్లా నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, విరుపాపల్లి రాధాకృష్ణ, మాజీ సర్పంచ్ వన్నూరుస్వామి, మాజీ ఎంపీటీసీ కంచరాముడు సర్పంచ్ రామ్మోహన్ మరియు కార్యకర్తలతో కలిసి గ్రామాలలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు అనంతరం నాయకులు ప్రతి ఇంటింటికి వెళ్లి వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును గెలిపిస్తే టిడిపి ప్రకటించిన సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు ద్వారా రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి 1,22,000 రూపాయలు అందిస్తామన్నారు అందులో భాగంగా మహాశక్తి పథకం ద్వారా తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది చదువుకునే విద్యార్థులు ఉంటే వారందరికీ ఒక్కొక్కరికి 15000 రూపాయలు, ఆడబిడ్డ నిధి నుంచి 18 నిండిన ప్రతి స్త్రీకి 1500 రూపాయలు, దీపం పేరుతో ప్రతి ఇంటికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, యువ గళం పథకం ద్వారా 20 లక్షల యువతకు ఉపాధి, నిరుద్యోగ భృతి, అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు ఏటా 20 వేల ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు, వైయస్సార్సీపీ ప్రభుత్వంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధిక ధరలతో పేదల పడుతున్న కష్టాలను తెలుసుకొని టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే ధరలు తగ్గిస్తామని, ప్రజలు పడుతున్న కష్టాలను తీరుస్తామన్నారు కావున టిడిపికి ఓటు వేసి ఎమ్మెల్యేగా పయ్యావుల కేశవ్ ను ఎమ్మెల్యేగా, ముఖ్యమంత్రిగా చంద్రబాబును గెలిపించాలని కరపత్రం అందజేస్తూ ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో చంద్ర నాయక్, లక్ష్మీబాయి, ప్రభాకర్ నాయక్, బాలు నాయక్, లక్ష్మానాయక్, రూప్లానాయక్ ప్రవీణ్ నాయక్ కోనాపురం నాయకులు బాబు, జయరాములు, ప్రభాకర్ చౌదరి, ప్రతాప్ చౌదరి, పురుషోత్తం, వడ్డే నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# 14న యాదవుల ఆత్మీయ సమ్మేళన సభ

**-యాదవులు ఐక్యతతో సత్త చాటుదాం**
**-వేల సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేద్దాం**



**బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ :** శుక్రవారం మండల పరిధిలోని ముప్పలకుంట, కన్నేపల్లి, గుడిపల్లి, బుడిమేపల్లి, అజ్జయ్యదొడ్డి, చెలిమేపల్లి గొల్లలదొడ్డి, భైరసముద్రం, బ్రహ్మసముద్రం, తిప్పయ్య దొడ్డి, యర్రప్పదొడ్డి, తదితర గ్రామాల్లో ఉన్న యాదవ కుల పెద్దలు, యాదవ సోదరులను ఆత్మీయంగా కలవడం జరిగింది. ఈ నెల 14న కళ్యాణదుర్గం పట్టణంలోని టిడిపి ప్రజా వేదిక వద్ద టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు ఆధ్వర్యంలో నియోజకవర్గ యాదవుల ఆత్మీయ సమావేశానికి యాదవ సోదరీ సోదరీమణులు పెద్దఎత్తున వేలాదిగా తరలివచ్చి యాదవుల ఐక్యతను సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు కుబేర యాదవ్, మల్లికార్జున యాదవ్, శ్రీనివాస్ యాదవ్, ఒంటిమిద్ది గోవిందరాజులు, బాల సోము,నాగరాజు యాదవ్, కామాక్కపల్లి రాము, తిప్పేస్వామి యాదవ్,మండల యాదవ సంఘ నాయకులు మాజీ సర్పంచ్ చిత్తప్ప, మాజీ ఎంపీటీసీలు తిప్పేస్వామి, నాగరాజు, మాజీ సర్పంచ్ అజ్జయ్య దొడ్డి మల్లికార్జున, భైరసముద్రం ఆర్ఎంపి సోము, నంజాపురం రాము, పాలవేంకటాపురం శివ యాదవ్, మామాడూర్ రామచంద్ర, యర్ర కొండాపురం తిరుమల, గుడిపల్లి కదరప్ప, యర్రప్ప దొడ్డి కిష్టా, తీటకల్లు శీన, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జగ్జీవన్ రాం జయంతి

-గోనుగుంట్ల అభిమానుల ఆధ్వర్యంలో నివాళులు



**ధర్మవరం మేజర్ న్యూస్.** ధర్మవరం మాజీ శాసనసభ్యులు గోనుగుంట్ల సూర్యనారాయణ ఆదేశాలు మేరకు ఆయన అభిమానులు శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ,రూరల్ అధ్యక్షులు డిష్ రాజు, అరవింద్ రెడ్డి, తుంపర్తి పరమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి, దుస్సాకిష్ట,నబీరసూల్, రామ్మూర్తి నాయుడు, చిలకం సూర్యనారాయణరెడ్డి, పూజారి మల్లికార్జున, నిరంజన్ కుమార్ యాదవ్, దస్తగిరి, హరి,నారాయణ స్వామి యాదవ్,పొరాళ్ళ రహీం, సయ్యద్ బాబా,జనార్దన్, రాజు, గణేష్,ఓలేటి మురళి గోపాల్ క్రిష్ణ,దర్శినమల నాగరాజు, బండ్లపల్లి రాజు, ఓంటికొండ రాము, నారా రవి,అనిల్, గంధమనేని నారాయణ స్వామి, రాజారెడ్డి, పోతలయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా డిష్ రాజు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జాగ్జీవన్ రావ్ అన్నారు. బడుగుల కోసం వారి శ్రేయోభివృద్ధి కోసం అవిరాల కృషి చేశారన్నారు.

## బడుగుల ఆశాజ్యోతి జగ్జీవన్ రామ్



**ధర్మవరం మేజర్ న్యూస్...** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రావు అని ఎమ్మార్పీఎస్ నాయకులు పేర్కొన్నారు. ధర్మవరం పట్టణం లోని జగన్ జీవన్ రామ్ నగర్ లో పెద్దమ్మ గుడి వద్ద డాక్టర్ బాబు జగజీవన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా ఫోటో కు పూలు హారాలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రెడ్డి భూదెప్ప, గజ్జల రామాంజనేయులు ,గజ్జల శివప్రసాద్, నారాయణ, పూజారి పెద్దన్న ,నరసింహవర ప్రసాదు, పవన్ కుమార్ , నాగేపల్లి బాబు, వీరయ్య, శివమ్మ ,పద్మావతి ,నాగమ్మ, సుధామని, శ్యామల ,సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్‌రామ్‌కు నివాళులు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** బాబూ జగ్గ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా అతని సేవలను స్మరించుకొంటూ బాబూ జగ్గ్జీవన్ రామ్ చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ దళిత అభివృద్ధి కోసం నిరంతరం కృషిచేసిన బాబూ జగ్గ్జీవన్ రామ్ గొప్ప ప్రజాస్వామిక వాది అని, ప్రజాస్వామిక విలువలపై అచంచల విశ్వాసం ఉన్న నాయకుడు అన్నారు. వాటి పరిరక్షణ కోసం ఎంతటి స్థాయి వారినైనా ధిక్కరించే తెగువ ఉన్న నిష్కళంక దేశభక్తుడు. భారత దేశ అభివృద్ధి కోసం దీర్ఘకాలిక ప్రణాళికలను రూపొందించి, అన్ని రంగాల్లో దేశ అభివృద్ధిని సాకారం చేసిన ధీశాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సోమందేపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ భర్త నరసింహమూర్తి, ఎమ్మార్పీఎస్ సూరి చల్లపల్లి ఈశ్వర్, జూలుకుంట నారాయణ, వార్డ్ మెంబర్ గంగాధర్, ఆదినారాయణ, సోమందేపల్లి నాగరాజు, కిష్టప్ప, దళిత నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ ఉప ప్రధాని జయంతి వేడుకలు



**తనకల్లు, మేజర్ న్యూస్ :** భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రాం 117వ జయంతి వేడుకలు శుక్రవారం మండలంలోని చీకటిమా నిపల్లి నందు ఘనంగా నిర్వహిం చారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పలక ఆంజనేయులు,నియోజకవర్గ అధ్యక్షులు విశ్వనాథ్ ,మండల అధ్యక్షులు గంగరాజు , కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ పారేసు గ్రామ పెద్దలు, యువత, విద్యార్థులు పాల్గొ న్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. గొప్ప రాజకీయ వేత్తగా సామాజిక సమానత్వం కోసం జీవిత కాలం పోరాడారని కొనియా డారు. అనేక పదవులను చేపట్టి తనదైన ముద్రను వేశారని వెల్లడించారు. జగ్జీవన్?రాం జీవిత పర్యంతం బడుగు వర్గాల అభ్యున్నతికై కృషి చేశారని తెలిపారు.

## జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళులు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు, భారత తొలి ఉప ప్రధాని, సమ సమాజ స్థాపన కై కృషి చేసిన కృషివలుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం నగరంలోని సప్తగిరి సర్కిల్‌లో ఉన్న ఆయన విగ్రహానికి పంచాయితీ రాజ్ ఉద్యోగులు రాష్ట్ర పంచాయితీ కార్యదర్శుల సమాఖ్య అధ్యక్షులు వర్ల శంకర్, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ తరపున మీనుగ వెంకటేష్, హరి కృష్ణ, రవి ,రవి కుమార్, తిరుపాల్, రమణయ్య,నారాయణ, టీచర్ మళ్ళిఖార్జున తదితరులు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలను కొనియాడారు. జగ్జీవన్ రామ్ ఆశయాల సాధనకు కృషి చేస్తామని తెలిపారు.

## ఏపీ వైయస్సార్ టిఏ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలు..



అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : అనంతపురం మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న బాబు జగ్జీవన్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఏపీ వైయస్సార్ టి ఏ జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి మాట్లాడుతూ.. బాబూజీగా ప్రసిద్ధి చెందిన జగ్జీవన్ రామ్ జాతీయ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయ పోరాట యోధుడు, అణగారిన వర్గాల ఆశాదీపం, విశిష్ట పార్లమెంటేరియన్, నిజమైన ప్రజాస్వామ్యవాది, విశిష్ట కేంద్ర మంత్రి, సమర్థ పరిపాలనాదక్షుడు, అసాధారణ ప్రతిభావంతుడైన వక్త అని ఆయన భారత జాతికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వైయస్సార్ టి ఏ జిల్లా కార్యదర్శి శ్రీధర్ గౌడ్ జిల్లా నాయకులు గోపాల్, సతీష్, కృష్ణా నాయక్, వెంకట్ రెడ్డి, పవన్ కుమార్, సిద్ధప్రసాద్,నరసింహ రెడ్డి, ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

## యాచకులకు టవాళ్లు పంపిణీ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: వేసవి కాలం కావడంతో ఎండ తీవ్రతను నగరంలోని ఆర్టీసీ బస్టాండ్, ఆలయాల వద్ద, ప్రభుత్వ హాస్పిటల్ తో పాటు వివిధ ప్రాంతాల్లో ఉన్న యాచకులు, నిరుపేదలకు యేసయ్య విడుదల పరిచర్య ఆధ్వర్యంలో బ్రదర్ బాలరాజు ఆధ్వర్యంలో శుక్రవారం దాదాపు 100 టవాళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ మనస్సే,జి ల్లా పరిషత్ రిటైర్డ్ సూపర్డెంట్ ఈట ఇశ్రాయేలు, బ్రదర్ సాధు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో దళితులకు రక్షణ లేదు

### – కూటమి అభ్యర్థుల గెలుపు కోసం పనిచేస్తాం

### – ఎమ్మార్పీఎస్ నాయకులు పూజారి చెన్నకేశవులు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : వైసిపి ప్రభుత్వం నాలుగున్నర సంవత్సరాల పాలనలో రాష్ట్రంలో దళితులకు రక్షణ లేకుండా పోయిందని, ఎక్కడ చూసినా దళితులపై దాడులు, హత్యలు, దౌర్జన్యాలు పెరిగిపోయా యని, వచ్చే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం ఓటమి లక్ష్యంగా పని చేస్తామని ఎమ్మార్పీఎస్ నాయకులు పూజారి చెన్నకేశవులు పేర్కొన్నారు.అనంతపురం జిల్లా అర్బన్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ,తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ను ఎమ్మార్పీఎస్ నాయకులు శుక్రవారం కలిసి ఎన్నికల్లో ఆయనకు మద్దతుగా ప్రచారం చేసి గెలుపు కోసం పని చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ నాయకులు పూజారి చెన్నకేశవులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ పాలనలో దళితులు అన్ని విధాలా నష్టపోయా రన్నారు. వైసీపీ పాలనలో దళితుల ప్రజాప్రతినిధులకు కూడా గౌరవించకుండా ఓటు అనే ఆయుధంతో చైతన్యం పరుస్తూ తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ జన సంఘం నాయకులు దాసగానిపల్లి కుల్లాయప్ప, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బడిగిరాజు ,గోవిందు, నారాయణస్వామి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ జగ్జీవన్‌రామ్ సేవలు మరువలేనివి..



కదిరి, మేజర్ న్యూస్ : భారత దేశ ప్రజల కోసం, దేశ అభివృద్ధి కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా శత్రువు దేశమైన పాకిస్తాన్తో పోరాడిన వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని పాలక మండలి సభ్యులు కొమ్ము విజయభాస్కర్ సీనియర్ న్యాయవాది సీవీ కృష్ణమూర్తిలు కొనియాడారు. శుక్ర వారం జగ్జీవన్ రావు 116వ జయంతి వేడు కలను పాలక మండలి సభ్యులు కొమ్ము విజయ భాస్కర ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీని యర్ న్యాయవాది సివి కృష్ణమూర్తి వారి మిత్ర బృందము పాల్గొ న్నారు. పలు రాజకీయ పార్టీ నాయకులు డాక్టర్ బత్తల వెంకట రమణ, వైసీపీ నాయ కులు ఎస్ఎండి ఇస్మా యిల్, జయచంద్ర న్యాయవాది భాస్కర్, కొమ్ము సాయి ప్రశాంత్, ఆలయ పాలకమండలి సభ్యులు వేణు, ము ఖ్య అతిథిగా హాజర య్యారు. బాబు జగ్జీవ న్ రావు పాకిస్తాన్తో యుద్ధము చేసి భారత దేశ చరిత్రలో నిలిపిన ఘనత ఆయనకే దక్కిందని వారు కొని యాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ కి తోడుగా ఉంటూ అండగా నిలిచి ప్రాణం ఉన్నంత వరకు ప్రజల కోసమే వీరుడు బాబు జగ్జీవన్ రావుని వారు కొనియాడారు. ఈ నేపథ్యంలోనే బత్తల వెంకటరమణ మాట్లాడుతూ త్వరలో అందరి సహకారంతో కదిరి పట్టణంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రావు విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి తన వంతు సహాయ సహ కారాలు అందిస్తారని సభా సమావేశంలో ఆయన హామీ ఇచ్చా రు. డాక్టర్ జగ్జీవన్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## నిస్వార్థ సేవకుడు జగ్జీవన్ రామ్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: దేశం కోసం నిస్వార్ధంగా సేవలు అందించిన మాహా నీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని ఎమ్మార్పీఎస్ నాయకులు కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం నగరంలోని సప్తగిరి సర్కిల్లో ఉన్న ఆయన విగ్రహానికి ఎమ్మార్పీఎస్ నాయకులు శుక్రవారం పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు మధు మాదిగ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ గొప్ప ప్రజాసామిక వాది అని తెలిపారు. అంటరానితనం, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడారని కొనియాడారు. దేశ స్వాతంత్రం అనంతరం కేంద్ర మంత్రిమండలిలో కూడా వివిధ శాఖ లలో పనిచేసి ఆ శాఖలకే వన్నె తెచ్చారని కొనియాడారు. దేశ అభివృద్ధి కోసం దీర్ఘకాలిక ప్రణాళికలను, సంక్షేమ శాఖలలో వివిధ కార్యక్రమాలను రూపొందించడంలో జగ్జీవన్ రామ్ కీలకపాత్ర పోషించారని కొనియాడారు. ఆయనను పూర్తిగా తీసుకొని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సాకే అమర్నాథ్, స్వతంత్ర కుమారి, నాగభూషణ, డబ్బాల శ్రీరాములు, తిప్పన, నర్సింహులు, సూరి, శేఖర్, శాంతకుమారి, పద్మావతి, రేకులకుంట రామాంజనేయులు, ఎస్పీ మండల కార్యదర్శి రాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి



**పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** పుట్టపర్తి భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో 115వ జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అత్యంత పేదరికంలో జన్మించి, అకుంఠిత దీక్షతో అత్యున్నత స్థానానికి ఎదిగిన మహా నాయకుడు ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు దళిత తొలి ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిన్నపిల్లలకు స్వీట్లు, చాక్లెట్ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర గీతకార్మికుల కన్వీనర్ హరికృష్ణ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు కొండమరాజు, జిల్లా మీడియా కన్వీనర్ జ్యోతి ప్రసాద్, జిల్లా ధార్మిక సెల్ కన్వీనర్ బాలగంగాధర్, పట్టణ అధ్యక్షులు సోకే రామాంజనేయులు, నారాయణ, గంగిశెట్టి, కళ్యాణ్, నారాయణ స్వామి, శివశంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నరు.

## బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి

### – జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎల్లన్న

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : స్వాతంత్ర సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేస్తామని జిల్లా ఎస్సీ ,ఎస్టీ విజిలెన్స్ మానిటరీ సభ్యులు, ఎస్సీ ఎస్టీ ఫోరం అధ్యక్షులు ఎల్లన్న పేర్కొన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం నగరంలోని సప్తగిరి సర్కిల్ లో ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఎల్లన్న, ఇతర సభ్యులు పూల మాలలు వేసి నివాళులర్పించారు.



# కొనసాగుతున్న వాలంటీర్ల రాజీనామాలు



**పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** గ్రామ వార్డు వాలంటీర్లు ఎన్నికల నిబంధన దృశ్య ఈ కార్యక్రమాల్లో పాల్గొనకూడదని ఎన్నికల కమిషన్ సూచించడంతో వాలంటీర్లు రాజీనామా బాట పట్టారు. ఇందులో భాగంగా పుట్టపర్తి మండల పరిధిలోని కప్పల బండ గ్రామ సచివాలయ పరిధిలో 6 మంది వాలంటీర్లు గురువారం రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వారు ఎంపీడీవో నాగేశ్వర్ రెడ్డి కి రాజీనామా పత్రాలను కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా జగరాజుపల్లి నందిని, శ్యామల, నరసింహులు ,ఫణీంద్ర, చెన్నమ్మ ,సాయికృష్ణా, రాజీనామా పత్రాలను ఎంపీడీవో అంగీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరు ఒత్తిడి లేకుండా మేము రాజీనామాలు చేస్తున్నామని వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అందించడంలో ఎంతోమందికి ఉపయోగపడ్డామని, అలాంటి మాతో విధులకు దూరంగా ఉంచడం పట్ల మేము మూ కుమ్మడి రాజీనామాలు చేస్తున్నామని తెలిపారు.



## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

గోరంట్ల, మేజర్ న్యూస్ : స్వతంత్ర సమరయోధుడు, బడుగు, బలహీన వర్గాల అపద్బాందవుడు, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన 117వ జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి హిందూపురం పార్లమెంటు ఎంపీ అభ్యర్థి బికే పార్థసారథి, ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బాబు జగ్జీవన్ రామ్ అమర్ రహే అని నినాదాలు ఇవ్వడం జరిగింది. భారత ఉప ప్రధానిగా, స్వతంత్ర సమరయోధులుగా ఈ దేశానికి ఎనలేని సేవలు చేశారని, వ్యవసాయ, కార్మీక చట్టాలు రూపొందించడంలో ఆయన ప్రత్యేక పాత్రను పోషించారని, బడుగు, బలమీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిన మహానుభావుడని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా తేదేపా జిల్లా అధ్యక్షుడు బివి వెంకట రాముడు, నియోజకవర్గ పరిశీలకులు రాయల్ నరసింహరావు, మండల కన్వీనర్ సోమశేఖర్, హరిశ్ రెడ్డి, హరి, వేణుగోపాల్, బొబ్బిలి రామ్మోహన్, భాస్కర్‌రెడ్డి, గన్నారెడ్డి, శ్రీనివాసులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన నాగవిగ్రహ ప్రతిష్ట..



గోరంట్ల, మేజర్ న్యూస్ : పట్టణంలోని బస్టాండ్ కూడలిలో నూతన నాగవిగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని భక్తిశ్రద్దలతో చేపట్టారు. ఇటీవల పురాతన విగ్రహం చిద్రం కావడంతో దాని స్థానంలో నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేయవల్సిందిగా స్థానిక సర్పంచ్ సరోజా నాగేనాయక్, తారానాథ్‌శర్మ, మేగనాథ్‌శర్మలు కోరగా వారు సంపూర్ణ సహకారం అందజేయడం జరిగింది. రాయల్ కాలం నాటి మాధవరాయ దేవాలయం చిత్రావతి నది మధ్యన వున్నటువంటి ఈ విగ్రహం స్థానంలో నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేసి విగ్రహం నిలుపుటకు అవసరమైన పీఠంను వెంకటరెడ్డి, తారానాథశర్మలు ఏర్పాటు చేయగా దాతలు శ్రీనివాస్, మణికంఠ, శీను, కొండపురం మురళి, శబరిశు, సుకుమార్, ప్రభాకర్‌రెడ్డి, పీఠర్, చంపకమాలిని ఆర్థిక సహాయం అందించడంతో శుక్రవారం ఘనంగా నూతన నాగవిగ్రహాన్ని ప్రతిష్టించి ఆ కూడలికి సుబ్రహ్మణ్యం స్వామి కూడలిగా నామకరణం చేయడం జరిగింది.

## శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమంలో చలివేంద్రం ఏర్పాటు

అమడగూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గాజులపల్లి ఉన్న శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం ఆవరణంలో శుక్రవారం ఆశ్రమ నిర్వహకురాలు అరుణ జ్యోతి ఆధ్వ ర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్ర మానికి వచ్చే వారి కోసం, అలాగే మండల కేంద్రానికి వెళ్లే ప్రజలు , వృద్ధుల కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆమె తెలి పారు. శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం మండల కేంద్రానికి సుదూరంగా ఉండడంతో మండల కేంద్రానికి వివిధ వివిధ సమస్యలతో వచ్చే ప్రజలకోసం ఈ చలివేం ద్రాన్ని ఏర్పాటు చేసి నట్లు వివరించారు. ఈ చలివేంద్రాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ చలి వేంద్రాన్ని ప్రజల సౌక ర్యార్థం కోసం గత రెండు సంవత్సరా లుగా వేసవికాలంలో కొనసాగుతుందని , రాబోయే రోజుల్లో కూడా శ్రీ మాతృ వృద్ధాశ్రమంలో కొనసా గిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కదిరి పట్టణానికి చెందిన డాక్టర్ సిరి, వైయస్ ఆర్సీపీ మండల కన్వీనర్ సూర్య నారా యణ రెడ్డి, సర్పంచ్ సురేందర్ రెడ్డి, మూర్తి, రాజేస్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ చౌడేశ్వరిదేవి హుండీ ఆదాయం రూ.5.46 లక్షలు

**అమడగూరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక చౌడేశ్వరి దేవి అమ్మవారి హుండీ లెక్కింపు చేపట్టిగా ఆదాయం రూ,5,46, 360 వచ్చినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతి సంవత్స రం అమ్మ వారి జ్యోతి ఉత్స వాలను పురష్కా రించుకొని హుండి లెక్కింపు నిర్వహి స్తారు. ఇందులో భాగం గా శుక్రవారం అమ్మ వారి ఆలయంలో ఆలయ ధర్మకర్త పొట్ట పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో 16 గ్రామాల ప్రజలు జ్యోతి సమావేశం నిర్వహిం చారు. అమ్మవారి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని తీర్మానించారు. ఉత్సవాలలో ఎలాంటి ఘర్షణలు, జరగకుండా పకడ్బందిగా చేయాలని నిర్ణయించుకున్నారు. అనంతరం అమ్మవారి హుండి లెక్కించారు. హుండి ఆదాయాన్ని అమ్మవారి అకౌంట్‌లో జమ చేయనున్నట్లు తెలిపారు. అమ్మవారు ఉత్సవాలు ఈ నెల 9వ తేదీ ఉగాది పండు గను పురష్కరిం చుకొని 15 రోజులు పాటు 16 గ్రామాలలో



గ్రామోత్సవం నిర్వ హిస్తారని తెలిపారు. 23 వతేదీ నుండి చౌడేశ్వరీ దేవి బ్రహ్మో త్సవాలు ప్రారంభమై ఏప్రిల్ 30 వతేదీన ఉత్సవాలు ముగు స్తాయని తెలిపారు.

## ఎస్‌టియు కార్యాలయంలో జగ్జీవన్ రామ్ జయంతి

**- ఎస్టీయూ సీనియర్ నాయకులు వీణ విజయరామరాజు వర్ధంతి..**




**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** అనంతపురం ఎస్టియు జిల్లా కార్యాలయములో బాబు జగజ్జీవన్ రామ్ జయంతి, ఎస్‌టియు సంఘ సీనియర్ నాయకులు వీణా విజయ రామరాజు వర్ధంతి సందర్భంగా ఘనంగా వారికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో ఎస్‌టియు జిల్లా అధ్యక్షుడు ఎన్ రమణా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రామాంజనేయులు, రాష్ట్ర అధనపు ప్రధాన కార్యదర్శి జి సూర్యుడు , రాష్ట్ర కార్యదర్శి కె చంద్ర శేఖర్, రాష్ట్ర కౌన్సిలర్ కృష్ణమోహన్, ఎస్ సురేశ్ బాబు,జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి వి రాజ శేఖర్, జిల్లా ఉపాధ్యక్షుడు నాగభూషణ, జిల్లా నాయకులు మహమ్మద్ రఫి, రామ కృష్ణ,మల్లికార్జున, ప్రభాకర్ , మండల నాయకులు రామంజ నేయులు,శ్రీనివాసులు, వెంకటేష్, హెచ్. వన్నూరు స్వామి సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రారంభించనున్న సాయి అమూల్య విల్లా

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండల పరిధిలోని కర్ణాటక నాగేపల్లి సమీపంలో నిర్మించిన సాయి అమూల్య విల్లాస్ ను శనివారం శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్ రాజు ఉదయం 11 గంటలకు ప్రారంభించనున్నారు. సాయి రమేష్ బిల్డర్స్ మరియు డెవలపర్స్ ఆధ్వర్యంలో ఈ విల్లాస్ ను నిర్మించారని వీటిని పుడా అప్రూవల్ పొంది ఎంతో సుందరంగా నిర్మించారని, హనుమాన్ దేవాలయం రోడ్డు ఓల్డ్ ఏజ్ హెూం పక్కన ఎంతో సుందరమైన ప్రదేశంలో నిర్మించామని, వినియోగదారుల సౌకర్యార్థం అన్ని వసతులు కల్పించామని పుట్టపర్తి, ప్రశాంతి నిలయాన్ని దృష్టిలో ఉంచుకొని వినియోగదారులను ఆకట్టుకునే విధంగా సరసమైన ధరలకు ఇందులో విల్లాలను అందించ నున్నామని తెలిపారు. ఈ సందర్భంగా సాయి రమేష్ బిల్డర్స్, డెవలపర్స్ అధినేత, రమేష్ మాట్లాడుతూ గతంలో తమ ఆధ్వ ర్యంలో ప్లాట్లు మరియు,విల్లాలు, సరసమైన ధరలకు అందించి నందుకు, ఈ ప్రారంభోత్సవానికి పుర ప్రముఖులు సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు రత్నాకర్ రాజు ఇతర ప్రముఖులు హాజరుకానున్నారని తెలిపారు

## జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి

**- ముక్కోటి అంబికా సేవా చారిటబుల్ ట్రస్ట్ అధినేత దంపేట్ల శివ**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: బడుగు బలహీన వర్గాల నేత,దేశ మాజీ ప్రధాని డా.బాబూ జగ్జీజీవన్ రామ్ 117 వ జయంతిని పురస్కరించుకొని నగరంలోని స్థానిక కె ఎస్ ఆర్ పాఠశాల వద్ద ఉన్న ఆయన విగ్రహానికి ముక్కోటి అంబిక సేవా చారిటబుల్ ట్రస్ట్ అధినేత, జనసేన సీనియర్ నాయకులు దంపెట్ల శివ శుక్రవారం పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జగ్జీవన్ రామ్ నిరంతరం కృషి చేశారని కొని యాడారు. ఆయన అడుగుజాడల్లో నేటి తరం యువత నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

### గిరిజన ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : బాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## ద్విచక్ర వాహనంను ఢీకొన్న కారు

**- ఘటన స్థలిలోనే ద్విచక్ర వాహన దారుడు మృతి**

**మడకశిర మేజర్ న్యూస్ :** యాదృచ్ఛికంగా మండల పరిధిలో అయ్యవారి పల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం లో ద్విచక్ర వాహనం నడుపు తున్న ఓనడి వయస్కుడు మృత్యు వడి చేరిన సంఘట నశుక్రవారంవెలుగుచూసింది. వివరాల్లోకి వెళితే మడకశిర మండలం బి రాయాపురం గ్రామానికి చెందిన అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన బాబా బుడేన్ పని నిమిత్తం ద్విచక్ర వాహనంలో వెళ్ళి తిరిగి స్వగ్రామం కు వస్తుండగా ఇదే మార్గం గుండా హిందూపురం పట్టణంకు చెందిన ఇమ్రాన్ మడకశిరకు ఇన్నోవా కారులో బయలు దేరాడు. మార్గమధ్య అయ్యవారి పల్లి వద్దకు రాగానే యాదృచ్ఛికంగా ముందు ద్విచక్ర వాహనంలో వెళ్తున్న బాబా బుడేన్ వాహన్ని కారు యాదృచ్ఛికంగానే, మితిమీరిన వేగంతోనో కాని బలంగా ఢీకొంది. ఈ ఘటనలో బాబా బుడేన్ (45)ఘటనా స్థలలోనే విగత జీవుడైయ్యాడు. కాగా కారు నడుపుతున్న ఇమ్రాన్ హఠా త్ పరిణా



మాన్ని చూసి నిశ్చేస్టుడై ఘటన స్థలిలోనే కారును వదలి వేసి నేరుగా మడకశిర పోలీస్ స్టేషన్ లో లొంగి పోయారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రోడ్డు ప్రమాదంలో పార్టీ కార్యకర్త బాబా బుడే మరణించాడని విషయం తెలుసుకున్న టిడిపి నియోజక వర్గ సమన్వయ కర్త గుండుమల తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్యే ఈరన్నలు వేరువేరుగా పార్టీ శ్రేణులతో ఆసుపత్రికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి బాధిత కుటుంబాన్ని పరామర్శిం చారు.



# బడుగుల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

### ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దివంగత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మీనుగ రాజు , జిల్లా ప్రధాన కార్యదర్శి కౌకుంట్ల రవి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక గడియార స్తంభం బాబు జగ్జీవన్ రామ్ శిలా విగ్రహం వద్ద, మహనీయుని 116 వ జయంతి వేడుకలను ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. దళిత బాంధవులు జగ్జీవన్ రామ్ శిలా విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం దివంగత నేత జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని కేకు కోసి సంబరాలు చేసుకున్నారు. భారత స్వాతంత్ర ఉద్యమకారుడు, సంఘసంస్కర్త , రాజకీయవేత్త డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సేవలను కొనియాడారు. ఆయన ఆశయ స్ఫూర్తిని భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దళిత ప్రతినిధులు మాట్లాడుతూ భారత పార్లమెంటులో 40 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా భారత ఉప ప్రధాని గా దేశానికి తన వంతు సేవనందించినట్లు కొనియాడారు. 1935 లో సమానత్వం కోసం ఆల్ ఇండియా డిప్రెసెడ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించినట్లు తెలిపారు. గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చెన్నకేశవులు, భీమ్ రావ్ కమిటీ హాల్ అధ్యక్షులు ఎం. మల్లికార్జున, ఉరవకొండ తాలూకా అధ్యక్షులు రాంపురం చెన్నప్ప, తాలూకా ప్రధాన కార్యదర్శి కౌకుంట్ల సురేష్, జిల్లా నాయకులు రాయంపల్లి వెంకటేష్, ఓబన్న, వార్డు సభ్యులు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## జగ్జీవన్ రామ్ కు ఆర్ఈఎఫ్ నాయకుల నివాళి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** మాజీ ఉప ప్రధాని, దళిత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, డా. బాబు జగజ్జీవన్ రావు జయంతిని పురస్కరించుకొని శుక్రవారం నగరంలోని ఆయన విగ్రహానికి ఆర్ ఈఎఫ్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆర్ ఇ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రామచంద్ర మాట్లాడుతూ తన రాజకీయాలలో అంచలంచెలుగా ఎదిగి అనేక పదవులు చేపట్టి ఆ పదవులకు వన్నెతేచ్చి దళిత బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబు జగజీవన్ రామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవాధ్యక్షుడు వలగొండ రామకృష్ణ బిసి, ఓబిసి సంఘం జిల్లా అధ్యక్షుడు పిడుగు శ్రీనివాసులు,జిల్లా గౌరవాధ్యక్షుడు జిల్లా అధ్యక్షుడు పుట్లూరు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

### దళిత జాతి దశ,దిశను నిర్దేశించిన
# మహనీయుడు జగ్జీవన్ రామ్

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బిసిఆర్ దాస్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:**

ఎన్నో ఉన్నత చదువులు చదివి, కేంద్ర మంత్రిగా, దేశ ఉప ప్రధానిగా పనిచేసి దేశంలో దళితుల దశ దిశను నిర్దేశించిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్,జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు బి సి ఆర్ దాస్ పేర్కొన్నారు. జగ్జీవన్ రామ్ 117 వ జయంతి పురస్కరించుకొని శుక్రవారం బిసిఆర్ దాస్, ఎమ్మార్పీఎస్ నాయకులు నివాళులర్పించారు. దాస్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావ్ దళిత కుటుంబంలో జన్మించి దేశంలో ఎన్నో మంత్రి పదవులు ఎంతో సమర్థవంతంగా నిర్వహించి ఆయా శాఖలకి వన్నె తెచ్చారని కొనియాడారు. దళిత జాతి రత్నం జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ఎల్లుట్ల రామకృష్ణ, రాము, మలరాయుడు, లక్ష్మన్న, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి గురుప్రసాద్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ

### -పంపిణీ చేసిన ఉమ్మడి గురు ప్రసాద్ రెడ్డి

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** ఉమ్మడి గురు ప్రసాద్ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో తాడిపత్రి మండల పరిధిలోని గన్నేవారిపల్లి కాలనీలో నివాసముంటున్న లక్ష్మీదేవి కుటుంబానికి ట్రస్ట్ చైర్మన్ఉమ్మడి గురు ప్రసాద్ రెడ్డి శుక్రవారం నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. పేదకుటుంబంలో జీవనం సాగిస్తున్న లక్ష్మీదేవికి కొద్దిరోజుల క్రితంయాక్సిడెంట్ అవడంతో లక్ష్మీదేవికి నడుములు విరిగి ఆమె మనవడు నాగ చరణ్ కు కాలు విరగడం తో కుటుంబ పోషణకు, వైద్యానికి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గన్నేవరపల్లి కాలనీ ఎంపీటీసీ లింగంపల్లి రవిశంకర్, టిడిపి నాయకులు రఘురామయ్య ద్వారా తెలుగుదేశం పార్టీ నాయకులు ఉమ్మడి గురు ప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. ఆయన వెంటనే స్పందించి తన శక్తి మేరకు ఒక బియ్యం ప్యాకెట్, నిత్యవసర సరుకులు అలాగే రఘురామయ్య ద్వారా కొన్ని నిత్యవసర సరుకులు సహాయంగా అందించారు. ఉమ్మడి గురు ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ



వీరి కుటుంబ స్థితిని మానవతా దృక్పథంతో ఆలోచించి మరి కొంతమంది సహాయ సహకారాలు అందించి కుటుంబానికి అండగా నిలవాలని ఆయన కోరారు. కుటుంబానికి సాయం చేయదలచిన వారు 9133649152 ఫోన్ పే నెంబర్ కిఆర్థిక సాయం అందించి లక్ష్మీదేవి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో ట్రస్ట్ సభ్యులు హుస్సేన్ భాష,గణేష్ రెడ్డి,మాబు వలి మొహమ్మద్,హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



## ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతున్న బాదితుడికి బద్యే నాయక్ భరోసా

### బాధిత కుటుంబానికి రూ.20వేల ఆర్థిక సాయం

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం నియోజకవర్గం బ్రహ్మసముద్రం మండలంలో ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతున్న బాధిత కుటుంబానికి శుక్రవారం భరోసా కల్పించారు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్. వివరాల్లోకి వెళ్తే బ్రహ్మసముద్రం మండలం పిల్లలపల్లి గ్రామానికి చెందిన వెంకటేశులు గారు గత 2సంవత్సరాల నుండి ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతున్నారు. సంవత్సరం నుండి నిరంతరం ఆక్సిజన్ సిలిండర్ ద్వారానే శ్వాస తీసుకుంటున్నారు. వీరికి ఇద్దరు ఆడపిల్లలు, ఓ అబ్బాయి కలరు. ఇతని భార్య జ్యోతి కూలిపనులు చేస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తోంది. ఆక్సిజన్ సిలిండర్లు తెచ్చుకోవడానికి చిల్లిగవ్వ కూడా లేదని తమను ఆదుకోవాలని ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్ట్ ను సంప్రదించగా తక్షణ సాయంగా రూ.20,000ల చెక్కును వారి కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యుడు లోకేష్, ఉపాధ్యాయులు నరహరి, మహేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర నేత కరణం హరికృష్ణ

## ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యల పరిష్కారమే లక్ష్యం

### యు. ఎఫ్. ఏపీ. ఇ. టి. డబ్ల్యూ పి

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** నగరంలోని ఉపాధ్యాయ భవనంలో అనంతపురం జిల్లా ఏపీజీఇఏ జిల్లా అధ్యక్షులు గోపికృష్ణ అధ్యక్షతన యు. ఎఫ్. ఏపీ. ఇ. టి. డబ్ల్యూ. పి(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంఘాల ఐక్యవేదిక) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కో చైర్మన్ కరణం హరికృష్ణ, డి టి డబ్ల్యూ టి ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిడుగు శ్రీనివాసులు, కేటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈరాలప్ప, ఏపీజీఇఏ అనంతపురం, సత్యసాయి జిల్లా అధ్యక్షులు గోపికృష్ణ భాస్కర్ రెడ్డి లు మాట్లాడుతూ.. ఉద్యోగ, ఉపాధ్యాయ ,కార్మిక, పెన్షనర్ల సమస్యల సాధనే లక్ష్యంగా యు. ఎఫ్. ఏ.పీ. ఇ. టి. డబ్ల్యూ. పి కృషి చేస్తుందని చెప్పారు. సమస్య మూల అన్వేషణ, శాస్త్రీయ శోధన, పరిష్కార సాధన దిశగా పనిచేస్తుందని వివరించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా నందు త్వరలోనే ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక ,పెన్షనర్ల చైతన్య సదస్సు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి సమస్య పైన సదస్సులో చర్చించనున్నట్లు విశ్లేషించారు. చైతన్య సదస్సును విజయవంతం చేయడంలో భాగస్వామ్య సంఘాల నాయకులు ప్రతి ఒక్కరూ కృషిచేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఏపీ జి ఇ ఏ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి రాము నాయక్, అనంతపురం జిల్లా మహిళా అధ్యక్షురాలు సాంబశివమ్మ, ఫోర్త్ జిల్లా చైర్మన్ లక్ష్మీనారాయణ, సెక్రెటరీ జనరల్ వెంకట్ నారాయణ రెడ్డి, బీసీ టు యు శివమూర్తి,సిపిఎస్ నాయకులు ప్రభాకర్, గోపాల్, జి యు ఎస్ రవీంద్రనాథ్, డి టి డబ్ల్యూ టి ఏ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. వేదికలోని ఉమ్మడి అనంతపురం జిల్లా భాగస్వామ్య నాయకులు పాల్గొన్నారు.

### వైకాపాకు
# ఎదురు దెబ్బ

### వైసీపీని వీడను న్న బీసీ వర్గానికి చెందిన ప్రజాప్రతినిధి

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:**

నియోజకవర్గంలో ఎన్నికల వేడి రాజు కుంటున్న ప్రస్తుత సమయంలో బలమైన బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకుడుగా గుర్తింపు పొందిన మండల స్థాయి ప్రజా ప్రతినిధి వైకాపా పార్టీకి గుడ్ బై చెప్పనున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. జిల్లా స్థాయిలోనే ఆర్థిక, రాజకీయ, అంగ బలము కలిగి అన్ని పార్టీలలోని ఉన్నత స్థాయి నాయకులతో సత్సంబంధాలు కలిగి ఉన్న నాయకుడుగా గుర్తింపు పొంది, వివా ద రహితుడుగా, అజాతశత్రువుగా ప్రజలతో మమేకమయ్యే నాయ కుడిగా, విలువలతో కూడిన రాజకీయం నేర్పుతూ అజాతశ త్రువుగా పేరుపొం దారు. నియోజక వర్గంలోని బలమైన వర్గంగా గుర్తింపు పొందిన బీసీ సామాజిక వర్గానికి ప్రతిని ధిగా గుర్తింపు పొంది, తన రాజకీయ అరంగేట్రంలోని ఎంపీటీసీగా ఏకగ్రీవంగా ఎంపికై, అన్ని వర్గాల మద్దతు తో ఎటువంటి రాజకీ య వారసత్వము లేకుండా, రాజకీయ అనుభవము లేకుండా మొదటి ప్రయత్నం లోనే మండల స్థాయి ప్రజాప్రతినిధిగా ఏకగ్రీ వంగా ఎంపికై చరిత్ర సృష్టించడం జరిగింది. వైకాపాకు చెందిన నియోజకవర్గ ప్రజా ప్రతినిధి, మండల స్థాయి నాయకుల చేప దుతున్న రాజకీయ విధానాలతో విసిగి వారి విధానాల ను వ్యతిరేకిస్తూ, వారి రాజకీయాలకు విసుగు చెంది గత కొద్ది రోజు లుగా ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలకు దూరం గా ముసలుతూ వచ్చారు. గత కొద్ది కాలంగా నాయకుల విధానాలకు దూరంగా ఉంటూ పార్టీలో కొనసాగుతూ రావడం జరిగింది. మండలంలో బలమైన బీసీ సామా జిక వర్గానికి చెందిన వ్యక్తిగా, మండల స్థాయి ప్రజాప్రతినిధిగా గుర్తింపు పొందిన నాయకుడు , మారిన రాజకీయ సమీక రణలతో భవిష్యత్తుపై ప్రణాళికలు రూపొందించుకొనడానికి వైకా పా పార్టీని వీడనున్న ట్లు సమాచారం. బీసీ సామాజిక వర్గానికి చెంది మండల స్థాయి ప్రజా ప్రతినిధిగా గుర్తింపు పొందిన నాయకుడు పార్టీని వీడడం ప్రస్తుత పరిస్థి తులలో వైకాపాకు గట్టి ఎదురు దెబ్బగా పరిశీలకులు భావిస్తు న్నారు.



## విభేదాలు పక్కన పెట్టి
# మడకశిరలో టిడిపి జండా ఎగుర వేద్దాం
### - మాజీ ఎమ్మెల్యే కె. ఈరన్న

**మడకశిర మేజర్ న్యూస్ :** పార్టీలో వివిధ కారణాలలో విభేదాలు వుండడం సహజ మని వాటన్నిటిని పక్కనపెట్టి ఐకమత్యంతో ముందుకు నడిచి ఈసార్వత్రిక ఎన్నికల్లో టిడిపిని విజయ పదంలో నడిపిద్దామని ఈరన్న పేర్కొన్నారు. శుక్రవారం నగరపంచాయితి పరిధిలోని చీపులేటి గ్రామంలో అక్కడి పార్టీ శ్రేణులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకమత్యంతో అందరం కలిసికట్టుగా పనిచేసి మడకశిర కోటపై తెలుగుదేశం జెండా వేగర వేద్దాం అని పిలుపిచ్చారు. అదే విధంగా మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడును గెలిపించు కొంటేనే మనందరి జీవితాలు మారుతాయి అన్నారు. ప్రతి నాయకుడు, కార్యకర్త త్రికరణ శుద్ధితో కార్యోన్ములు అయి సైనికుడిగా పనిచేసి పార్టీని అధికారం లోనికితీసుకురా వాలన్నారు. విభేదాలను పక్కన పెట్టి సమన్వయంతో ముందుకు పోయి విజయం సాధించుకోవలిసిన అవసరం ఎంతైనా ఉందని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాధవ రాజు, మాజీ మార్కెట్ యార్డ్ చెర్మన్లు ఓబులేషప్ప, జాన్కో రామయ్య, రిటైర్డు ఎస్.ఐ గణపతి , మాజీ మున్సిపల్ చెర్మన్ లుప్రకాష్, తలమర్ల సుబ్బారాయుడు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్లు పరమేష్, ఓబన్న, పుల్లయ్య చౌదరి, గొల్ల హట్టి రంగనాథ్, మెంబర్ నాగరాజు,మాజీ కౌన్సిలర్ నాగరాజు, చీపులేటి నాగరాజు, బీరప్ప, రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా వైఎస్ఆర్సిపి పాలన



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పరిపాలనలో గ్రామాల అభివృద్దే ధ్యేయంగా పాలన సాగుతోందని శింగనమల వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు అన్నారు. గార్లదిన్నె మండలం మన ఊరికి మన వీరా" కార్యక్రమంలో భాగంగా వైయస్సార్ గడపగడపకు ఎన్నికల ప్రచారం అనంతరం సిరివరం గ్రామంలో "పల్లె నిద్ర" కార్యక్రమాన్ని ఆయన చేపట్టారు. ఎస్సీ కాలనీలో స్థానికులతో మమేకమౌతూ వారితో సమావేశం నిర్వహించారు. గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం చేస్తున్న ,సంక్షేమం, అభివృద్ధి గురించి వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న పరిపాలనలో 200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్ ను వాడుకొని ఎస్సీ, ఎస్టీ లకు ఉచిత కరెంట్ అందిస్తున్నారని, గ్రామంలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేశామని ఆయన తెలిపారు. అనంతరం కాలనీలో బస చేశారు.

## నగరంలో విద్యుత్‌కు తీవ్ర అంతరాయం..

అనంతపురం క్రైమ్, మేజర్ న్యూస్ : నగరంలో శుక్రవారం విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. నగర శివా రులోని డి 5 సెక్షన్లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న టవర్ల నేపథ్యంలో ఇతర ఫీడర్ నుంచి విద్యుత్ సరఫరాను అందించిన నేపథ్యంలో ఆయా ప్రాంతాలలో తీవ్ర అంతరాయం ఏర్పడింది. భవిష్యత్తులో నిరంతరాయంగా విద్యుత్ను అందించే క్రమంలో కొంతమేర అంతరాయం జరిగిందని విద్యుత్ అధికారులు తెలియజేశారు.

# పుట్టపర్తి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విస్తృత పర్యటన

### - కాంగ్రెస్ పార్టీ నాయకులకు పరామర్శ..
### - వైకాపా నాయకులతో సంప్రదింపులు..



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** పుట్టపర్తి నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి శుక్రవారం మండ లంలో వివిధ గ్రామా లలో పర్యటించారు. కాంగ్రెస్ పార్టీ నాయ కులు అనారోగ్యానికి గురైన విషయాన్ని తెలుసుకొని, ఆ గ్రామా లకు వెళ్లి వారిని పరామర్శించారు. రెడ్డిపల్లి లోని మాజీ శాసనసభ్యుడు నాగ రాజు రెడ్డిని కలిసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని అభ్యర్థిం చడం జరిగింది. నియో జకవర్గ వ్యాప్తంగా పర్యటించి గెలుపు కోసం కార్యకర్తలతో కలిసి తన విజయానికి తోడ్పాటు అందించా లని దాదిరెడ్డి మధు సుధన్ రెడ్డి తో పాటు మండల కన్వీనర్లు ఆయన వెంట వెళ్లారు. ఈ క్రమంలోని అస మ్మతి వైఎస్ఆ ర్సిపి పార్టీ నాయకులను మర్యాదపూర్వకంగా కలిసి తమకు మద్దతు ప్రకటించాలని, అదే విధంగా గెలుపు కోసం కృషి చేయాలని వారు కోరారు. రెడ్డిపల్లి గ్రామానికి చెందిన యువ నాయకుడు కొండ్రెడ్డి శేషాద్రి రెడ్డి తోపాటు పలువురు వైసిపి నాయకులు మర్యాదపూర్వం కలిసి దుశ్యాలతో సన్మానిం చారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశం, రాష్ట్రం లోనూ పేద ప్రజల అభ్యున్నతి ధ్యేయంగా పనిచేస్తుందని పేర్కొ న్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏమి లేదని ఇచ్చిన హామీలు నెరవేర్చలేని నాయ కుడని పేర్కొన్నారు. అంతేకాకుండా అన్ని మండలాలలో పేద ప్రజలకు పక్కా గృహా లు, స్థలాలు నిర్మించి ఇవ్వలేని నాయకుడిగా చరిత్ర పుటల్లో నిలిచి పోయారని దుయ్యబ ట్టారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు సైతం అధికార పార్టీ నాయ కుల తో లాలూచీపడి సమస్యలపై పోరా డలేక సావగిల్లిపో యారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీ స్కీములు అమలు చేసి పేద ప్రజలకు అభ్యంతెక్కి కృషి చేస్తామన్నారు. దివం గత నేత వైయస్ రాజ శేఖర్ రెడ్డి నేతృత్వం లోని అప్పట్లో ప్రజలకు ఇచ్చిన అనేక హామీలు నెరవేర్చి ప్రజల హృద యాలు చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. పుట్టపర్తి నియోజకవ ర్గం లో 9 గంటల విద్యుత్ కరెంట్ అని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం నేడు 6 గంటల సైతం రైతులకు విద్యుత్తు సరఫరా చేయలేని దుస్తులు నెలకొందని ఆరోపించారు. ప్రత్యేక హెూదా ఆ కోవలోని ప్రస్తుతం దివంగ దివం గత నేత రాజశేఖర్ రెడ్డి కుమార్తె ఆంధ్రప్ర దేశ్ పిసిసి అధ్యక్షు రాలు వైయస్ షర్మిల రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేస్తుం దన్నారు. ముఖ్యంగా ఆరు గ్యారెంటీ స్కీమ్ లో మహిళలకు మహాలక్ష్మి పేరుతో ఏడాదికి లక్ష రూపా యలు, రెండు లక్షలు రైతులకు స్థిరీకరణ నిధి ఏర్పాటు, పేద ప్రజలకు గృహాలు ఇందిరమ్మ పథకం, కింద 5 లక్షల రూపాయలు నిరుద్యోగులకు దేశవ్యాప్తంగా రెండు కోట్ల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. 10 సంవత్సరాల పాటు ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా కల్పిస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం విస్మరించడం తోపాటు వైయస్సార్సీపికి అనేక మందిని ఎంపీలుగా గెలిపించిన దానిపైన నోరు ఎత్తక పోవడం ఇరు పార్టీల నాయకుల పై త్రీవ్రూరు విమర్శలు గుప్పించారు. వృద్ధులకు, వికలాంగులు 6000, వితం తువులు వృద్ధులకు 4000 రూపాయలు పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఉపాధి కూలీలకు రోజుకు కనీస వేతనం 400లు, ఉచిత విద్య కేజీ టు పీజీ వరకు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. అదే విధంగా వంకర కుంట లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వట్టి సుధాకర్ ను అనారోగ్య అనారోగ్యానికి గురి అయిన విషయం తెలుసుకొని పరామర్శిం చారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తో పాటు నల్లమాడ మండల కన్వీనర్ పఠాన్ గౌస్ బాషా, మండల కన్వీనర్ గంగాధర్, కే లక్ష్మీనారాయణ, రెడ్డిపల్లి నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రమేష్, షాకీర్, మహబూబ్ బాషా, రఫీ తదితరులు ఉన్నారు.

# హీరాపురం ఫయాజ్‌బాష వితరణ..

- రంజాన్ కానుకగా.. 2 వేల మంది బీడీ కార్మికులకు చీరలు పంపిణీ..
- ఫయాజ్ బాష ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు పలు సేవా కార్యక్రమాలు..
- పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అండగా ఉంటున్న ట్రస్ట్..



